RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :222 గురువారం , డిసెంబర్ 4, 2025, పేజీలు -20 వెల :5/-

## ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. సర్దార్ సర్వాయి




పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని **-మిగతా2లో**



### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు

## రాహుల్ ఆహ్వానం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీలను ఆహ్వానించారు. **-మిగతా2లో**



### ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి

## కీలక భేటీ..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బుధవారం పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. **-మిగతా2లో**

### ఎందుకు సీఎం రేవంత్ రెడ్డి

## మాటల్ని వక్రీకరిస్తున్నారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లో నిన్న జరిగిన డీసీసీ నూతన అధ్యక్షుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్ని ఎందుకు వక్రీకరిస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిలదీశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రతీ విషయాన్నీ రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని ఆయన మండిపడ్డారు. హిందువుల్లో అనేక మంది దేవుళ్ళు, దేవతలు ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారు.. కులాన్ని, మతాన్ని ఇబ్బంది పెట్టే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడలేదని ఎంపీ స్పష్టం చేశారు. దీన్ని బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాజకీయం **-మిగతా2లో**

## బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత..

### గాంధీ భవన్ వద్ద మోహరించిన పోలీసులు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నాంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు నిరసన చేపట్టాయి. నాంపల్లిలోని పీసీసీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ర్యాలీగా బయలుదేరిన బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మరోవైపు గాంధీ భవన్ వద్ద భారీగా పోలీసులను మోహరించారు.మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ కార్యవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. **-మిగతా2లో**

### నా వ్యాఖ్యలపై అసత్య .

## ప్రచారం చేస్తున్నారు..

### సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హిందూ దేవుళ్లపై తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో.. ఆ వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు.

**ముందు వెనక కట్ చేసి..**

తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర భారతంలో కూడా తనను **-2లో**




### హైకోర్టు తీర్పు మేరకు నా నామినేషన్

## ఆమోదించండి

### రిటర్నింగ్ అధికారిని ఆదేశించండి : నల్లగొండ కలెక్టర్‌కు చింతమల్ల కల్పన అభ్యర్థన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైకోర్టు తీర్పు మేరకు ఓటర్ల జాబితాలో తన పేరును పొందుపర్చి, సర్పంచి నామినేషన్‌ను ఆమోదించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన చింతమల్ల కల్పన(ధరావత్ కల్పన) విన్నవించారు. మంగళవారం ఈ మేరకు నల్లగొండ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.'చింతమల్ల రాంప్రసాద్‌ని నేను ప్రేమించి పెండ్లి చేసుకున్నాను. **-మిగతా2లో**



## ఫ్యూచర్ సిటీ ఓ పెద్ద స్కామ్..

- ఏ అభివృద్ధి అయినా విధ్వంసం లేకుండా జరగడం లేదు
- ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పారిశ్రామికీకరణ వల్ల దెబ్బతిన్న దేశాలు చాలా ఉన్నాయని, మానవీయ కోణం లేకుండా ఏ అభివృద్ధి అయినా విధ్వంసానికి దారి తీస్తుందని పలువురు వక్తలు అన్నారు. ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, రాష్ట్ర ప్రభుత్వం హిల్ట్ పాలసీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిగ్నల్ టీవీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో హిల్ట్ పాలసీ స్కీమా... స్కామా అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ శివారెడ్డి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ **-మిగతా2లో**

### ఢిల్లీ పేలుళ్ల మరో కీలక

## నిందితుడు అరెస్ట్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు జాసిర్ బిలాల్ వాని ఎన్ఐఎ కస్టడీని బుధవారం ఢిల్లీ కోర్టు వారం రోజులు పొడిగించింది. ప్రిన్సిపల్ సెషన్స్ మరియు జిల్లా జడ్జి అంజు బజాజ్ చంద్నా నవంబర్ 27న జారీ చేసిన ఏడు రోజుల కస్టడీ నేటితో ముగియనుంది. **-మిగతా2లో**

## ఐబొమ్మ రవి కేసులో ట్విస్ట్..

### కస్టడీ పొడిగించాలని పోలీసుల పిటిషన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐబొమ్మ రవి కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. కస్టడీ పూర్తయ్యాక బెయిల్ కోరుతూ రవి తరపున పిటిషన్ దాఖలైంది. అయితే.. అతడి కస్టడీని మరో నాలుగు రోజుల పాటు పొడిగించాలని కోరుతూ **-మిగతా2లో**




## ఊళ్లో కోతులను తరిమాకే ఓట్లగండి..

### రేగొండ ప్రజల బహిరంగ పోస్టర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సాధారణంగా సర్పంచ్ అభ్యర్థులు ఓట్లు అడగడానికి వస్తే.. ఎవరైనా తమ ఊరిని అభివృద్ధి చేయాలని అడుగుతారు. విద్యుత్, నీటి కొరత వంటి సమస్యలను పరిష్కారం చేయాలని కోరతారు. అయితే.. రేగొండ మండల ప్రజలు మాత్రం ఓ విచిత్ర కోరిక కోరారు. ఆ ఊర్లో వానరాల బెడద అధికమవడంతో.. ఫస్ట్ వాటిని తరిమేయాలని సర్పంచ్ అభ్యర్థులను వేడుకుంటున్నారు.కోతులను ఊరి నుంచి దాటించాకే ఓట్ల ప్రచారం కోసం రండి.. లేదంటే ఓట్లు అడగవద్దని బహిరంగంగా పోస్టర్ కూడా వేశారు.**మిగతా2లో**

### చమురు సంస్థ సిట్గో అమ్మకాన్ని

## తీవ్రంగా ఖండించిన వెనిజులా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




అమెరికాలో చమురు కంపెనీ 'సిట్గో' చట్టవిరుద్ధమైన అమ్మకాన్ని వెనిజులా తీవ్రంగా ఖండించింది. బిలియన్ డాలర్ల అప్పులను చెల్లించేందుకు వెనిజులా చమురు కంపెనీ సిట్గోను మోసపూరిత బలవంతంగా విక్రయించేందుకు అధికారం ఇస్తూ అమెరికా కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని వెనిజులా ఉపాధ్యక్షుడు, పెట్రోలియం మంత్రి డెల్సీ రోడ్రిగ్జ్ ఖండించారు. న్యాయప్రక్రియలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా **-మిగతా2లో**

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు రాహుల్ ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎంతో పాటు ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఉన్నారు.

## ఎందుకు సీఎం రేవంత్ రెడ్డి మాటల్ని వక్రీకరిస్తున్నారు: ఎంపీ చామల

-మొదటిపేజీ తరువాయి: దీన్ని బీజేపీ,బీఆర్ఎస్ రెండు పార్టీలు కలిసి రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. 'తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తున్నాయి.. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అన్ని ఎన్నికల్లో ఓడిపోయింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్ దక్కలేదు. రేవంత్ రెడ్డి స్థాయిని తగ్గించి తెలంగాణ ప్రజల మనసుల్లో నెగిటివ్ అభిప్రాయాన్ని క్రియేట్ చేయాలని బీజేపీ, బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని.. కాని తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలుసునని చామల అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్ 2047 పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు.. మెస్సి లాంటి అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడిని తీసుకువచ్చి హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడిస్తున్నారని.. ఇదంతా హైదరాబాద్ కీర్తిని ఇనుమడింపచేస్తుందని ఎంపీ చెప్పుకొచ్చారు.

## హైకోర్టు తీర్పు మేరకు నా నామినేషన్ ఆమోదించండి

-మొదటిపేజీ తరువాయి: వివాహమైనప్పటి నుంచి ఇందుగుల గ్రామంలోనే నివాసముంటున్నాను. మాకు సంతానం కూడా కలదు. నల్లగొండ శాసనసభ నియోజకవర్గం పరిధిలోని 252 పోలింగ్ స్టేషన్లో 951 క్రమ సంఖ్యలో నాకు ఓటు హక్కు ఉంది. అయితే, ఇందుగుల పంచాయతీ ఓటర్ల జాబితాలో నా పేరు నమోదు చేయలేదు. దీనిపై హైకోర్టును ఆశ్రయించాను. ఓటు హక్కు కల్పించాలని హైకోర్టు ఇచ్చిన సూచనను ఎన్నికల అధికారులు పట్టించుకోలేదు. పైగా దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. నాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇందుగుల పంచాయతీ ఓటర్ల జాబితాలో నా పేరు చేర్చాలి. నేను వేసిన నామినేషన్‌ను ఆమోదించేలా రిటర్నింగ్ అధికారిని ఆదేశించాలి. నా నామినేషన్ చెల్లుబాటయ్యే విధంగా చర్యలు తీసుకోగలరు' అని కలెక్టర్‌ను కోరారు. హైకోర్టు తీర్పు ప్రతిని లేఖకు కల్పన జత చేశారు.

## ఢిల్లీ పేలుళ్ల మరో కీలక నిందితుడు అరెస్ట్

-మొదటిపేజీ తరువాయి: ఢిల్లీ పేలుడు కేసులో కీలక నిందితుడు జాసిర్ బిలాల్ వాని ఎన్ఐఏ కస్టడీని బుధవారం ఢిల్లీ కోర్టు వారం రోజులు పొడిగించింది. ప్రిన్సిపల్ సెషన్స్ మరియు జిల్లా జడ్జి అంజు బజాజ్ చంద్నా నవంబర్ 27న జారీ చేసిన ఏడు రోజుల కస్టడీ నేటితో ముగియనుంది. దీంతో ఆయనను నేడు ఎన్ఐఏ అధికారులు కోర్టు ఎదుట హాజరుపరిచారు. జమ్ముకాశ్మీర్‌లోని అనంతనాగ్‌లోని ఖాజీగుండ్ నివాసి అయిన వానీని ఎన్ఐఏ అధికారులు నవంబర్ 17న శ్రీనగర్ నుండి అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

## ఐబొమ్మ రవి కేసులో ట్విస్ట్..

-మొదటిపేజీ తరువాయి: ఐబొమ్మ రవి కేసులో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. కస్టడీ పూర్తయ్యాక బెయిల్ కోరుతూ రవి తరపున పిటిషన్ దాఖలైంది. అయితే.. అతడి కస్టడీని మరో నాలుగు రోజుల పాటు పొడిగించాలని కోరుతూ పోలీసులు కోర్టులో వ్యాజ్యం వేశారు. ఒక్కో కేసులో 7 రోజుల కస్టడీ కావాలని అందులో కోరారు. రవి తరపున కౌంటర్ దాఖలు చేయాలని అతడి తరఫు న్యాయవాదిని కోర్టు ఆదేశించింది. అయితే.. ఇప్పటివరకూ ఒక్క కేసులోనే రెండుసార్లు రవిని కస్టడీలో భాగంగా విచారించారు పోలీసులు.

## చమురు సంస్థ సిట్గో అమ్మకాన్ని తీవ్రంగా ఖండించిన వెనిజులా

-మొదటిపేజీ తరువాయి: సిట్గో మాతృసంస్థను హెడ్జ్ ఫండ్ ఎలియట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ అనుబంధ సంస్థ అయిన అంబర్ ఎనర్జీకి 5.9 బిలియన్ డాలర్లకు విక్రయించాలని డెలావేర్ జడ్జి లియోనార్డ్ స్టార్క్ గతవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. "కోర్టు ఆదేశాలకు వ్యూహాత్మక యుఎస్ ఇంధన పెట్టుబడిదారుల బృందం మద్దతు ఇచ్చింది" అని ఎలియట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. వెనిజులాలోని ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీ పిడివిఎస్ఎ(పెట్రోలియోస్ డి వెనిజులా, ఎస్ఎ) కి చెందిన అనుబంధ సంస్థ సిట్గో రుణదాతలకు 20బిలియన్ డాలర్లకు పైగా బాకీ ఉందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. గతంలో లాభదాయకంగా ఉన్న ఈ సంస్థ అమెరికా ఆంక్షల కారణంగా విస్తృత ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ కంపెనీ రుణదాతల్లో కెనడియన్ సంస్థ క్రిస్టలెక్స్ కూడా ఉంది. 2008లో వెనిజులా లా క్రిస్టినాస్ గనిని స్వాధీనం చేసుకుని జాతీయం చేయడంతో.. ఆ ప్రభుత్వం క్రిస్టలెక్స్‌కు 1.2బిలియన్ డాలర్ల బాకీ ఉందని మరో యుఎస్ కోర్టు పేర్కొంది. కరేబియన్ సముద్రంలో ఇటీవల అమెరికా సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేయడంపై, వెనిజులా చమురు నిల్వలను స్వాధీనం చేసుకోవడాన్ని లక్ష్యంగా చేసుకోవడంపై వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అనంతరం సిట్గో విక్రయం తెరపైకి వచ్చింది.

# ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ..

-మొదటిపేజీ తరువాయి: 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో నిధులు ఎక్కువగా ఇచ్చారని.. మిగిలిన ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్‌కు పదేళ్లు నిధులెందుకు ఇవ్వలేదు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎన్ని నిధులైనా ఇచ్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లాగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోనని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా అలసత్వం ప్రదర్శించారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధాని మోదీతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక భేటీ..

-మొదటిపేజీ తరువాయి: ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్? భారత్ ఫ్యూచర్? సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ -2047? గ్లోబల్? సమ్మిట్‌కు రావాలంటూ ప్రధాని మోదీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్‌లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్? సమ్మిట్? ఆహ్వాన పత్రికను ప్రధానికి అందజేశారు ముఖ్యమంత్రి. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్? భారత్ -2047 లక్ష్యాలకు అనుగుణంగా ..? 3 ట్రిలియన్? డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతోందని ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్? -2047 విజన్? డాక్యుమెంట్? రూపొందించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. నీతి అయోగ్? సలహాలు, సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేధో మథనంతో తయారు చేసిన ఈ విజన్? డాక్యుమెంట్‌ను గ్లోబల్? సమ్మిట్‌లో ఆవిష్కరిస్తున్నట్లు ప్రధాని మోదీకి తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

# బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత..

-మొదటిపేజీ తరువాయి: హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు బుధవారం స్పందిస్తూ..నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పే వరకు తాము పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ శ్రేణులు సైతం సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గాంధీ భవన్ వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యల్లో ఎటువంటి తప్పు లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. నేతల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని అధిగమించి.. అందరిని కలుపుకుని పోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లను ఉదాహరించారని చెప్పారు. అంతేకాని హిందూ దేవుళ్లను కించపరిచే ఉద్దేశ్యం సీఎం రేవంత్ రెడ్డికి ఎట్టి పరిస్థితుల్లో లేదని పార్టీ సీనియర్ నేతలు స్పష్టం చేస్తున్నారు. అదీకాక రేవంత్ రెడ్డి పాలనపై విమర్శించేందుకు బీజేపీ నేతలకు ఏ అంశం దొరకలేదని చెప్పారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వారు ఆక్షేపిస్తున్నారని చెప్పారు.

# నా వ్యాఖ్యలపై అసత్య ప్రచారం చేస్తున్నారు..

-మొదటిపేజీ తరువాయి: తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్తర భారతంలో కూడా తనను పాపులర్ చేస్తున్నారని.. ఈ విషయంలో చాలా సంతోషంగా ఉందన్నారు. హిందూ దేవుళ్ళు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

# ఫ్యూచర్ సిటీ ఓ పెద్ద స్కామ్..

-మొదటిపేజీ తరువాయి: పారిశ్రామికీకరణ జరిగినంత మాత్రాన మానవ అభివృద్ధి జరగదని, ఇలాంటి అభివృద్ధితో ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. మానవ విలువలు, జీవన ప్రమాణాలు మెరుగు పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ఇండస్ట్రీ పాలసీ మీద స్పష్టత లేదని, పాశ్చాత్య అభివృద్ధి నమూనాపై జాగ్రత్తగా ఆలోచించాలని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టూ 9 వేల ఎకరాలు హిల్ట్ పాలసీలో భాగంగా ఇతర అవసరాల కోసం కేటాయించారని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. చండీగఢ్‌పై జరిగిన కుట్ర మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ఇతర నగరాలపై కూడా కన్నేసిందని ఆరోపించారు. రాజకీయ నాయకుల స్వార్థంతో హైదరాబాద్ నగరం పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని, బీజేపీ కూడా దీనికి సహకరిస్తున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. పర్యావరణ వేత్త పాపారావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అనేది పెద్ద స్కామ్ అని, సెంట్రల్ యూనివర్సిటీ భూములను కూడా సేకరించాలని చూశారని, సుప్రీంకోర్టు చీవాట్లు పెడితే ఊరుకున్నారని తెలిపారు. కాలుష్యంపై అవగాహన లేకుండా భూములు సేకరించాలని చూస్తున్నారని చెప్పారు. ఎంఎస్ఎంఈ జేఏసీ చైర్మన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు భూముల అవసరమని, భూములు విక్రయిస్తారా? లీజుకు ఇస్తారా? అనేది ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలన్నారు. సీనియర్ జర్నలిస్ట్ శైలేష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రాజకీయాలన్నీ భూముల చుట్టే తిరుగుతున్నాయన్నారు. హిల్ట్ పాలసీ పెద్ద భూ దోపిడీ అని విమర్శించారు. బక్క జడ్సన్ మాట్లాడుతూ కాంగ్రెస్ తెచ్చిన ప్రతి పాలసీ దోపిడీ కోసమే, రేవంత్‌రెడ్డి ఆలోచనలన్నీ లాక్కోవడానికేనని అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ నగరం రూపురేఖలు మార్చే హిల్ట్ పాలసీపై తొందర ఎందుకని, దీనిపై విస్తృత చర్చ జరగాలని అన్నారు. ఇన్ని వేల ఎకరాలు అన్యాక్రాంతం చేస్తుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని తెలిపారు. విస్తృత చర్చ లేకుండా ఈ పాలసీ ఎలా తెచ్చారని బీఆర్ఎస్ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు ప్రకాష్ రెడ్డి, మర్రి ప్రభాకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.

# ఊళ్లో కోతులను తరిమాకే ఓట్లగండి..

-మొదటిపేజీ తరువాయి:

**ఆ పోస్టర్లో ఇంకా ఏముందంటే...**

'మా ఓటును అమ్మేది లేదు.. కోతులను తరిమి ఓట్లు అడిగేందుకు రండి. ప్రలోభాలకు లొంగి ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయొద్దు. వజ్రాయుధం లాంటి ఓటుతో గ్రామీణాభివృద్ధికి బాటలు వేద్దాం. ఊరంతా వానరాల దాడుల్లో గాయాలైన బాధితులే. పత్తి, వరి, మిరప పంటలు.. కోతుల చేష్టలతో ఇంటికి చేరడం లేదు. రేగొండ మండల కేంద్రమైన మా గ్రామంలో పెద్ద సార్లు, పెద్ద పెద్ద లీడర్లు తిరుగుతున్నా.. మా గోడును పట్టించుకునే నాథుడే లేకుండాపోయారు. ఎన్నికల వేళ మా ఇల్లు తొక్కే నాయకుల్లారా.. కోతులను తరిమి ఎన్నికకు ముందే అభివృద్ధికి శ్రీకారం చుట్టి.. మీ చిత్తశుద్ధిని చాటుకోండి.' అని స్థానిక ఇన్‌స్పైర్ యూత్ అసోసియేషన్ తరఫున ఓ పోస్టర్‌లో రాసిపెట్టి అందరికీ కనిపించేలా వీధిలో గోడకు అతికించారు. రేగొండలో గోడకు అతికించిన పోస్టర్ ప్రస్తుతం.. ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీన్ని బట్టి ఆ ఊరి ప్రజలు కోతుల ద్వారా ఎంతగా ఇబ్బందులకు గురవుతున్నారో అర్థమవుతోందని నెట్టింట చర్చించుకుంటున్నారు. వారి న్యాయబద్ధమైన కోరికను నెరవేర్చి సర్పంచ్ అభ్యర్థులు చిత్తశుద్ధి చాటుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతకు నామినేషన్ల గడువు మంగళవారంతో ముగిసింది. 193 మండలాల్లోని 4,332 గ్రామ పంచాయతీలుబీ 38,342 వార్డులకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించారు. రెండో విడత నామినేషన్లను బుధవారం పరిశీలిస్తారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. అదే రోజు పోటీకి అర్హులైన అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తారు. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఈనెల 14న జరగనున్నాయి. ఆరోజు మధ్యాహ్నం తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
గురువారం
డిసెంబర్ 4 2025
కరీంనగర్


# డిసెంబర్ 6న జరిగే, అఖిలభారత పాపిస్టూ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

-సామాజిక, ప్రజా విద్యార్థి, సంఘాలు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 3

దేశం నేడు సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉంది, మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాల కింద నలిగిపోతూ సి ఏ ఏ ఎన్ ఆర్ సి విధానాలను తీసుకువచ్చి ప్రజల మధ్య మత విద్వేష పూరిత కార్యాచరణను తీసు కు వస్తూ కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదు కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదు ఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక మార్గదర్శకం ప్రవేశపెట్టి మనస్ఫూర్తిని మను నియమాలని వారు అనుకున్న ప్రకారం




భారతదేశంలో సాగిస్తుంది పేద ప్రజల్ని విభజిస్తూ పాలిస్తుంది కార్పొరేట్ ప్రపంచీకరణ విధానాలను తమకు అనుకూలంగా మనసుకుంటుంది ఇలాంటి సందర్భంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది కావున ఈనెల డిసెంబర్ 6న హైదరాబాద్ ఎల్బీనగర్లో జరిగే అఖిలభారత ఫారెస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో చారువాక రాష్ట్ర అధ్యక్షులు సైంటిఫిక్ స్టడీ ఫోరం, మండల కుమారస్వామి టీయూసీఐ అనుమకొండ కన్వీనర్, ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు, గడ్డం శరత్ సి పి యు ఎస్ ఐ డి బి ఎస్ వి వరంగల్ జిల్లా కార్యదర్శి, సంపత్ కుమార్ పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు, రాచర్ల బాలరాజు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ కార్యదర్శి మరియు,గురుమిల్ల రాజు సామాజిక కార్యకర్త, తదితరులు పాల్గొని మాట్లాడారు.

# జిల్లాలోవరి కొనుగోలు వేగవంతం చేయాలి

-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,డిసెంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండలం కరడ్ పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు ఈ రోజు తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లి వరి కొనుగోలు కేంద్రం పి పి సి కరదుపల్లి ను సందర్శించారు. పిఏ సిసిఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ, రైతుల రాకపోకలు, గన్నీస్ అందుబాటు, రవాణా సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం (2024–25) వరి కొనుగోళ్లు ఖరీఫ్ 2024–25 కొనుగోలు పరిమాణం: 4064.40 క్వింటాళ్లు లాభం పొందిన రైతులు: 118 మంది ఈ సంవత్సరం ఖరీఫ్ 2025–26 వివరాలు సాగు చేసిన విస్తీర్ణం: 506 ఎకరాలలో రైతుల సంఖ్య: 421 మంది ఆశించిన ఉత్పత్తి: 12,650 క్వింటాళ్లు ఇందులో హార్వెస్టింగ్: 90% పూర్తి చేయడం జరిగిందని, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు ఈ రోజు వరకు (02/12/2025 నాటికి), మొత్తం కొనుగోలు: 604.00 క్వింటాళ్లు మిల్లులకు మార్చబడినవి: 310.40 క్వింటాళ్లు పంపిన ట్రక్కులు: 1 దిగిన ట్రక్కులు: 1 స్థానిక ఏపిపి ప్రకారం గ్రౌండ్ బ్యాలెన్స్: 293.60 క్వింటాళ్లు ట్యాబ్ ఎంట్రీ పూర్తయిన కొనుగోలు: 310.40 క్వింటాళ్లు (52%) పి పి సి కు మొత్తం కేటాయింపు: 3000 క్వింటాళ్లు

రైస్ మిల్లులకు పంపిణీ:

కుంచాద్రి వెంకటేశ్వర రైస్ మిల్– 2000 క్వింటాళ్లు
శ్రీ సాయి మణికంఠ– 1000 క్వింటాళ్లు
గన్నీస్ (బ్యాగులు) జారీ చేసినవి 9000
వినియోగించినవి: 1510,
అందుబాటులో ఉన్నవి: 7490

రవాణా కాంట్రాక్టర్ ద్వారా లోడింగ్ సక్రమంగా జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో నిర్వహణ పద్ధతులను పరిశీలిస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణం, పారదర్శకంగా కొనుగోళ్లు జరగాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తూకం, గన్నీస్ సరఫరా, ట్రక్కుల రాకపోకలు, మిల్లులకు రవాణా వంటి అంశాల్లో పూర్తి



సమన్వయం ఉండాలని సూచించారు. త్వరితగతిన కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని ఆన్నారు. అనంతరం ప్రజలు గ్రామం లో ఉన్న సమస్యలను జిల్లా పరిషత్ పాఠశాల సమీపం లో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అలాగే పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్స్ సమస్యల పై కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే తహసిల్దార్, సంబంధిత అధికారులకు ఆదేశాలు చేస్తూ ఇక్కడే ఉండి సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు . కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, సిపిఓ, తహసిల్దార్, రైతులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ అభ్యర్థి వైపే రంగాపురం ప్రజల చూపు

-బ్రహ్మరథం పడుతున్న రంగాపురం ప్రజలు
-ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా
-సర్పంచ్ అభ్యర్థి ఇంజపెల్లి వనజ

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతి నిధి (తెలంగాణ పత్రిక ) డిసెంబర్, 3

అతి సామాన్య కుటుంబానికి చెందిన ఆ దంపతులిద్దరూ సమాజ సేవ చేసేందుకు సిద్ధమయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఇంజపెల్లి వనజ బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. తన భర్త ఇంజపెల్లి రాజయ్య 2021 లో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆ పార్టీ ఆదేశాల మేరకు ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ..తన సతీమణి వనజను 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయించగా..స్వల్ప ఓట్ల తేడాతో ఆమె ఓటమి చెందారు. వారిది నిరుపేద కుటుంబమైనప్పటికీ, మొక్కవోని ధైర్యంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో రంగాపురం గ్రామం ఎస్సీ మహిళకు రిజర్వుడు కాగా..ఉద్యమ నాయకుడిగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న రాజయ్య తన సతీమణి వనజను సర్పంచ్ గా పోటీ చేయమని గ్రామస్తులు ఒత్తిడి తేవడంతో..జాతీయ పార్టీ అయిన బిజెపి సహకారంతో ఆమె బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసి, విస్తృతంగా గ్రామంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఆమెకు బిజెపి బలం తోడవడంతో ఆమె గెలుపు సునాయాసం అంటున్నారు విశ్లేషకులు. మాజీ సర్పంచ్..బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అన్ని తానై గ్రామంలో వాడవాడలా తిరుగుతూ..గ్రామ ప్రజల మద్దతును కూడగడుతున్నారు. ఆదరించండి అభివృద్ధి చేస్తానంటూ వనజ ప్రచారాన్ని నిర్వహిస్తుండడంతో గ్రామస్తులు ఆమె వైపు మొగ్గు చూపుతున్నారు. వనజ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తుండటంతో..గ్రామ ప్రజలంతా ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారు. కాగా ప్రత్యర్థి పార్టీకి బలమైన అభ్యర్థి లేకపోవడంతో వనజ గెలుపు తధ్యమంటున్నారు గ్రామస్తులు. మంగళవారం



రాత్రి నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో రంగాపురం గ్రామ మాజీ సర్పంచ్ సూరినేని రవీందర్ రావు, బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జి అన్నమనేని భూమారావు, బిజెపి సీనియర్ నాయకులు తక్కల్లపల్లి విజేందర్ రావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి రాజ్ కుమార్ గౌడ్, బిజెపి నాయీ బ్రాహ్మణ సెల్ జిల్లా కన్వీనర్ తూముల సురేష్, ఇరు పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవ్ గర్ల్ చైల్డ్ – సేవ్ ఇండియా

-24 రోజులు.. 1450 కిమీ ఢిల్లీకి చేరుకున్న శ్రీనివాస్ సైకిల్ యాత్ర
-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం
-ప్రధాని మోడీని కలిసి సేవ్ చైల్డ్ డిపార్ట్ మెంట్ కోసం విన్నవించనున్న శ్రీనివాస్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక

ఎముకలు కొరికే చలిలో ఢిల్లీ సైకిల్ యాత్ర పూర్తి చేశారు నిజామాబాద్ కు చెందిన శ్రీనివాస్ అనే యువకుడు.. నిజామాబాద్ నుంచి సైకిల్ పై యాత్ర ప్రారంభించిన శ్రీనివాస్ నిజామాబాద్ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల మీదుగా మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ ల రాష్ట్రాల మీదుగా ఎట్టకేలకు ఢిల్లీ చేరుకున్నారు.. అంటే 1450 కిలో మీటర్లు సైకిల్ పైనే వెళ్లారు.. మధ్యలో ఎడమ కాలి నొప్పితో బాధపడుతూ నాగ్ పూర్ లో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మెడిసిన్స్ తీసుకున్నారు.. ఢిల్లీ ఇంకా వెయ్యి కిలోమీటర్ల దూరం.. చలి తీవ్రత విపరీతంగా ఉందనగా కాలి నొప్పి తీవ్ర అయ్యింది.. అయినా ఎముకలు కొరికే చలిని సైతం ఏమాత్రం పట్టించుకోకుండా శ్రీనివాస్ పట్టువదలని విక్రమార్కుడిలా ఢిల్లీ వైపు ముందుకు సాగారు.. అయ్యప్ప స్వామి మాల వేసుకొన్న శ్రీనివాస్ అందులోనూ హైవేపై చలిగాలుల మధ్య పెద్ద





సాహసమే చేశారు.. భవిష్యత్ తరాల ఆడ పిల్లల సంక్షేమమే ఆయన తపన అంతా.. సేవ్ గర్ల్ చైల్డ్ డిపార్ట్ మెంట్ ను సాధించాలని ఇందూరు నుంచి హస్తినకు బయలుదేరారు శ్రీనివాస్.. నిజామాబాద్ నుంచి ఢిల్లీ వరకూ సైకిల్ పై యాత్ర చేపట్టారు.. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని కలిసి సేవ్ గర్ల్ చైల్డ్ డిపార్ట్ మెంట్ ను ఏర్పాటు చేయాలని కోరనున్నారు శ్రీనివాస్.. 24 రోజుల పాటు సైకిల్ పై ప్రయాణించి ఢిల్లీకి చేరుకున్నారు.. డిసెంబర్ మూడో తేదీ బుధవారం నాడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి తన సైకిల్ యాత్ర ఉద్దేశ్యం వివరించారు.. ప్రధాని మోడీని కలిసి సేవ్ గర్ల్ డిపార్ట్ మెంట్ ప్రత్యేకంగా ఏర్పాటయ్యే లక్ష్యం ఉందని చెప్పారు.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం శ్రీనివాస్ ను అభినందించారు.. ఢిల్లీలో గురుద్వారా







లో ఆశ్రయం పొందుతున్న శ్రీనివాస్ ప్రధాని మోడీని కలిసే పనిలో ఉన్నారు.. ప్రధానిని కలిసి నిజామాబాద్ కు తిరిగి రానున్నారు...

# హనుమకొండ నుంచి మహా ధర్నాకు జర్నలిస్టులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 03




జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్లో చేపట్టిన ధర్నాకు హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి జర్నలిస్టులు భారీగా తరలివెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.ద

# బండోనిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం

-సర్పంచ్ గా ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి ఏకగ్రీవం...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 03



నాగర్ కర్నూల్ జిల్లా మండలం వెల్లడం మండలం బండోనిపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం కానుంది,పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. సుమారుగా 641 ఓట్లు, 8 వార్డులు ఉన్నాయి. అయితే, ఈ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ తెలిపారు.దీంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీల కతీతంగా ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆమెను సర్పంచ్ గా ఎన్నుకునట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరి కి అందుబాటులో ఉంటూ గ్రామంలోని యువతీ,యువకులకు ఉపాధి కల్పిస్తామని అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# గోవిందాయిపల్లీ తండా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ ఏకగ్రీవం..

-సర్పంచ్ సభవట్ జాను రమేష్ నాయక్ ఏకగ్రీవం...
-ఉప సర్పంచ్ గా కేతవత్ రతన్ నాయక్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 03



రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గోవిందాయి పల్లి తండా సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు.. గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. తండాలో సుమారుగా 840 ఓట్లు, 8 వార్డులు ఉన్నాయి. అయితే, ఈ గ్రామ తండాను అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ ,ఉప సర్పంచ్ తెలిపారు.దీంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీల కతీతంగా జాను రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తండా పెద్ద మనిషిగా అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆమెను సర్పంచ్ గా ఎన్నుకునట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు జాను రమేష్ నాయక్ తండావాసులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్కరి కి అందుబాటులో ఉంటూ తాండ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# రత్నంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురిజాల శ్రీధర్

-గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి

బోయిన్పల్లి, డిసెంబర్ 03, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామపంచాయతీగా గ్రామ నివాసి అయినటువంటి గురిజాల శ్రీధర్ నేను ఈ నెల రెండవ తేదీన గ్రామపంచాయతీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.. రత్నంపేట గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధిలో నిజాయితీగా పని చేసే నాలాంటి వాళ్లకు అవకాశం ఇవ్వాలని నిరంతరం ప్రజాసమస్యలేంగా అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సై పోరాటం చేసే పేరున్న వ్యక్తిగా సుపరిచిత వ్యక్తిని మీ అందరికీ తెలుసు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టి తీసుకుని వెళ్లే విధంగా, గ్రామ అభివృద్ధికి నిజాయితీగా తోడ్పాటున అందించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీకివచ్చే ఆర్థిక సంఘం నిధులకు జవాబు ద రితనంగా ఉండి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరుగుతుంది. ఒక్క అవకాశం కల్పించి నన్ను గెలిపించాలని మరొక్కసారి మీ శ్రేయోభిలాషి గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## యువరాజ్ సింగ్ బర్త్ డే రోజు సామాజిక సేవా కార్యక్రమాలు : సృజన్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక



ప్రముఖ క్రికెట్ మాజీ ప్లేయర్ యువరాజ్ సింగ్ జన్మదిన%శీ% సందర్భంగా డిసెంబర్ 12వ తేదీన జన్నేపల్లి లో క్యాన్సర్ స్క్రీనింగ్ కంటి పరీక్షలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తునట్టు యూవి కెన్ యూవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దొడ్డి సృజన్ కుమార్ చెప్పారు.. ఆ కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు.. నిరంతర సామజిక సేవ కార్యక్రమాల్లో ముందుంటున్న యూవి కెన్ యూవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన జన్నేపల్లి లో గల శ్రీ మహేశ్వరి గార్డెన్స్ నందు మాజీ క్రికెట్ ప్లేయర్ యువరాజ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా పలు సామజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు.. దానిలో క్యాన్సర్ స్క్రిని%శీ%గ్, బ్లడ్ డొనేషన్ కాంప్, కంటి పరీక్షలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బాగ్స్, నోటుబుక్స్, స్టేషనరీ పంపిణీ చేస్తామని చెప్పుకొచ్చారు. వివిధ రంగ్గాల్లో విశేష సేవల%శీ%దించిన పలువురికి సేవా భారతీ పేరిట అవార్డ్స్ అందచేయడం జరుగుతుందని యూవి ఫౌండేషన్ ఫౌండర్ దొడ్డి సృజన్ వెల్లడించారు.. సామాజిక సేవలో తమ సంస్థ ఎప్పడు ముందుంటుందని ప్రకటించారు.. డిసెంబర్ 12వ తేదీ మరిన్ని సేవా కార్యక్రమలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో చెప్పారు. దేశ వ్యాప్తంగా ఉన్న యువరాజ్ సింగ్ అభిమానులు పెద్ద ఎత్తున్న వస్తున్నారని వివరించారు.. వారితో పాటు తెలంగాణలో సామాజిక సేవ అందిస్తున్న సమాజ సేవకులను ఆహ్వానించడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో యూవి ఫౌండేషన్ ప్రతినిధులు అనిల్,రాజేష్, రాకేష్, ప్రశాంత్, ఆకాష్, సన్నీ, నరేష్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు...

## డీకంపోస్ట్ మందు ఉచితంగా పంపిణీ చేయాలి

-తెలంగాణ రైతు సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సామాజిక కార్యకర్త ప్రభుత్వానికి విజ్ఞప్తి

నేరేడుచర్ల: డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



రైతులు అవగాహన లేని తో వరి కోతల అనంతరం వరి కోయలు త్వరగా డీకంపోస్టు కావున ఉద్దేశం ఎక్కువసార్లు దుక్కు దున్నాల్సి వస్తుందన్న ఆలోచనతో తగల పెడుతున్నారని దానివల్ల పర్యావరణంతో పాటు, భూసారము దెబ్బతినే ప్రమాదం ఉన్నందున వారికి అధికారులు తెలియపరుస్తున్న వారిలో మార్పు రావడంలేదని త్వరగా డీకంపోస్టు కావడానికి మందులు వచ్చిన వాటిని భారమవుతోందని కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో తగలబెడుతున్నారని అందుకే ఉచితంగా డీకంపోస్టు ఎరువులను ప్రభుత్వమే రైతులకు ఉచితంగా అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజలతో దశాబ్దాల అనుబంధం

-ప్రజాదారణతో ముందుకు దూసుకుపోతున్న మంద సుధాకర్
-గండ్ర సత్యన్న దీవెనలతో..ప్రజల ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్
-బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పాత్రక) డిసెంబర్, 3



అయినది అతి సామాన్యమైన నిరుపేద కుటుంబం..అయినప్పటికీ ప్రజాసేవలో ముందుంటూ..ప్రజలతో దశాబ్దాల అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మంద సుధాకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరుగుతున్న ఉద్యమంలో తాను సైతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడుతానని 2004లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2004లో మెట్టుపల్లి గ్రామ ఉపసర్పంచ్ గా, 2019లో ఎంపీటీసీగా, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడిగా పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడు. కాగా ప్రస్తుతం జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో మెట్టుపల్లి గ్రామం ఎస్సీకి రిజర్వుడు కాగా..ప్రజాదారణ కలిగిన మంద సుధాకర్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో గ్రామంలో మంచి పేరు ఉన్న మంద సుధాకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీలోని ఉద్దండులు విశేష కృషి చేస్తున్నారు. మెట్టుపల్లి గ్రామ ప్రజలంతా మంద సుధాకర్ వైపే చూస్తుండడం గమనార్హం.

# శ్రీకాంతాచారి స్పూర్తితో బీసీ రాజ్యాధికారం సాధిద్దాం

- బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల: డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి స్పూర్తితో దేశవ్యాప్తంగా బిసి రాజ్యాధికారం సాధిద్దామని అందుకు శ్రీకాంత్ చారి త్యాగాల్ని స్పూర్తిగా తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలి లో శ్రీకాంతాచారి 16 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.....
సామాజిక తెలంగాణ లక్ష్యాన్ని సంపూర్ణం చేయడానికి బీసీ సమాజం కంకణం కట్టుకోవాలని, తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన 1400 మంది తెలంగాణ అమరవీరుల లక్ష్యాన్ని చేరుకునేందుకు బీసీ రాజ్యాధికారం సాధించుకునేందుకు కంకణం కట్టుకోవాలని ఎలాంటి త్యాగానికైనా వెనకాడ రాదని ఆయన కోరారు బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు జింకల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్దాల కాలంగా పరాయి పాలనలో వలసవాదుల పాలనలో చిక్కి దోపిడీకి గురైందని స్వరాష్ట్ర ఏర్పడితే నీళ్ళు,నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగ సమస్య పరిష్కారం ఉందని ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని ఆశతోని తన ప్రాణత్యాగం చేశాడని కానీ బంగారు తెలంగాణ కాస్త గత పాలకుల వల్ల బాదల తెలంగాణ గానే మిగిలిందని ఇప్పటికైనా సామాజిక తెలంగాణ ఏర్పడాలంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలవారు ఐక్యమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు యామిని వీరయ్య బీసీ ఎస్సి, ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు



రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ మండల కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య,కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,ఏమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఇంజమూరి రాములు కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురోజు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి మండలఅధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యం

-సర్పంచ్ అభ్యర్థి పోటీలో మాజీ సైనికుడు బోయిని రాజు

జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక ప్రతినిధి,డిసెంబర్ 03,

మొగుడంపల్లి మండలం లోని బోయిని రాజు గారు దేశ సేవకై కాశ్మీర్ లో 16సంవత్సరాలు విధులు నిర్వర్తించి దేశానికి తన యొక్క సేవ చేసి దేశ భక్తి చాటుతూ ఎన్నో సేవలు అందించి మళ్ళీ తాను ప్రజలకు సేవ చేయాలనీ ఒక మంచి ఆలోచనతో ఈ రోజు సర్పంచ్ అభ్యర్తిగా పోటీ చేస్తూ గ్రామంలోని పెద్దలు,యువత కోరిక మేరకు తాను సర్పంచ్ అభ్యర్తిగా పోటీ చేస్తాను అని తెలియచేసారు,తదనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలు పైన ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని,పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు త్రాగునీరు,మంచి రోడ్ల నిర్మాణం,ప్రజా సంక్షేమం స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తాను పనిచేస్తాను అని మెరుగైన వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి మరియు ఆరోగ్య సేవ కేంద్రంలో అబులెన్సు లాంటి సమస్యలు మరియు గ్రామ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం,వృద్ధులకు పెన్షన్లు సక్రమంగా అందేలా చూడడం. వ్యవసాయ రైతులకు అవసరమైన సలహాలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులు, విత్తనాలు, ఎరువులు అందేలా చేయడం.పశు సంపద పశువుల ఆరోగ్యం, గ్రామ వనరులను సక్రమంగా వినియోగించుకోవడం. పర్యావరణ పరిరక్షణ చెట్లు,మొక్కలు నాటించి,వాటిని సంరక్షించడం.గ్రామ పాలనలో పారదర్శకత,



జవాబుదారీతనం తీసుకొని గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తాను అని కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలను ఐక్యంగా ఉండేలా పని చేస్తాను అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తాను అని ఆయన అన్నారు.

# హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

-సీఎం రేవంత్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి
-బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిజామాబాద్ లోని నిఖిల్ సాయి చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ మొన్న సీఎం రేవంత్ రెడ్డి హిందూ దేవి దేవతలను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు క్షమించలేనివని తప్పుబట్టారు.. గతంలో కెసిఆర్ హిందూ గాళ్ళు బొందుగాళ్ళు అంటే పాతాళానికి పాతేశారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి కూడా అదే దుస్థితి పడుతుంది అన్నారు. ఇవన్నీ ఒక వర్గం ఓట్ల కోసం చేస్తున్న రాజకీయ నాటకమని దినేష్ కులాచారి తీవ్రంగా విమర్శించారు. ఒక వర్గం మన్ననలు పొందడానికి హిందువులను బాధించే వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ నాయకులకు సంప్రదాయమైపోయిందనీ




మండిపడ్డారు. హిందూ దేవతల్ని అవమానించి, తర్వాత రాజకీయ లబ్ధి కోసం మళ్లీ జాగ్రత్తగా నటించడం రేవంత్ ఖాన్ స్టైల్ అని, కానీ ఈసారి హిందూ సమాజం మీ నాటకం నమ్మదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యత లేకుండా, గౌరవం లేకుండా మాట్లాడటం చూసి రాష్ట్ర ప్రజలు సిగ్గుపడాల్సిన పరిస్థితే వచ్చిందని వ్యాఖ్యానించారు.. ఒక వర్గం ఓట్ల కోసం హిందూ భావాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తే, బీజేపీ పోరాటం చేస్తుందని ఊరుకునేది లేదని హెచ్చరించారు. హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? వెంటనే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. హిందూ



సమాజాన్ని అవమానించే ఔట్‌డేటెడ్ రాజకీయాలు ఇక పనిచేయవని, ఇలాంటి వ్యాఖ్యలను ప్రజలు అస్సలు సహించరని అన్నారు. మత రాజకీయాల మీద మాట్లాడే కాంగ్రెస్ హిందువులు రేవంత్ ఖాన్ మాట్లాడిన మాటలకూ నోరు లేవడం లేదు ఎందుకు అని ప్రశ్నించారు?. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు పోతంకర్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, ఆకుల శ్రీనివాస్, బూరుగుల వినోద్,ఇప్పకాయల కిషోర్,మల్లేష్ గుప్తా, గడ్డం రాజు, అంబదాస్ రావు, గిరిబాబు, యాదల నరేష్, ఆమందు విజయ్ కృష్ణ, ఆనంద్, చిరంజీవి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విశిష్ట వక్తగా ప్రొఫెసర్ ప్రీతి మెరిసిన గీతం అధ్యాపకురాలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సీఎస్ఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో విశిష్ట వక్తగా పాల్గొంటూ తన నైపుణ్యాన్ని పంచుకుంటున్నారని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో గీతం ప్రతినిధులు తెలిపారు. ఈనెల 1-2 తేదీల్లో భువనేశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగించారు. ఐఓటీ, సెన్సార్ టెక్నాలజీలలో తాజా దృక్పథాలు, వాటి వాస్తవ వినియోగాలపై ఆమె ఇచ్చిన అంతర్దృష్టి ప్రతినిధుల ప్రశంసలను అందుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేఐఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎ. రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించారు. అదేవిధంగా, ఇండోర్‌లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా%-%పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నారు. 'పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికాలు' అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం సాగింది. ఇందులో




ఆమె పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై నిర్వహించిన సెషన్ మంచి స్పందనను పొందినట్టు తెలిపారు. పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలలో గీతం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొఫెసర్ పర్వేకర్ పనితీరును విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు అభినందించారు.

## ్నగుడుపల్లి సర్పంచ్ అభ్యర్థి గా బరిలో జి.జగదీష్

**-యువత రాజకీయాల్లో రాణించాలి**

తెలంగాణ పత్రిక జహీరాబాద్ పత్రిక ప్రతినిధి డిసెంబర్ 03,



మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లి గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా జి జగదీష్ బరిలో ఉన్నాను అని ప్రజలకు తెలియజేస్తూ తానను గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను అని,గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు ప్రభుత్వం నుండి వచ్చేలా పనిచేస్తాను అని, గ్రామంలో ఎన్నో సంవత్సరాల్లో స్థిదిలా వ్యవస్థలో ఉన్నా ప్రభుత్వ పాఠశాలను నూతన పాఠశాల భవన నిర్మాణం,మరియు త్రాగునీరు,రోడ్లు మరియు గ్రామంలో మురికి కాలువలు మరిన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని ఆయన ప్రజలతో తెలియచేసారు. ప్రజలు యువత అలోచించి ఓటు వేయాలని తాను ఒక యువకుడిగాఎన్నో సంవత్సరాల నుండి ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పైన ఎప్పటికి తాను శ్రామిస్తాను అని, గ్రామ ప్రజలు గ్రామం లోని యువత మద్దతు కోరుతూ ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని తనకు సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్

**-ధాన్యం వేగవంతంగా కొనుగోలు చేయాలి.**

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3



మేడిపల్లి మండల కేంద్రంలోని కాచారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మరియు రంగాపూర్ గ్రామం,కోరుట్ల మండల కేంద్రంలో రైస్ మిల్లులను రెవిన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటదివెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు.ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు.రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య,క్లస్టర్ అధికారులు,సివిల్ సప్లై అధికారులు,సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కటాక్షపూర్ గ్రామ సర్పంచి అభ్యర్థిగా ఎండి షబానా నామినేషన్ దాఖలు

ఆత్మకూర్: డిసెంబర్ 03,( తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బుధవారం ఎండి షబానా గఫూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కటాక్షపూర్ గ్రామ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మార్క రజనీకార్, కక్కర్ల రాజు, రాజస్వామి, ఎనకతల రవీందర్, ఎండి ఘఫూర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3



జగిత్యాల పట్టణంలో 12,28,29,30 వార్డులలో 53 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ, బీటీ రోడ్డు పనులకు జగిత్యాల ఎంఎల్ఏ డా సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఇ ఆనంద్,బాలే శంకర్,మాజీ కౌన్సిలర్ లు పంబాల రాము, మేకపద్మావతి పవన్, దుమాల రాజ్ కుమార్, పెద్దింటి రాజు, ఎఇ అనిల్, లక్ష్మీ, టిపిబిఓ శ్రీకర్, వార్డు నాయకులు, మహిళలు,యువకులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారులు దాతృత్వ సేవలోను ముందున్నామని

**-అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి చెప్పారు..**

రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 03, ( తెలంగాణ పత్రిక)





రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యురాలు మరియు టీజీవోస్ కేంద్ర సంఘం మహిళా విభాగం కోశాధికారి శ్రీమతి శాంతిశ్రీ, మరియు ఆమె స్నేహితులు కలిసి రంగారెడ్డి జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్ష కార్యదర్శి డాక్టర్ కె. రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి వారి ద్వారా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవించిన నిరుపేద తల్లులకు , న్యూట్రిషన్ కిట్లను, పంపిణి చేయుటకు విరాళంగా ఇచ్చారు. ఈ న్యూట్రిషన్ కిట్‌లి లో ఈ క్రింది వస్తువులు ఉన్నాయి: (1) 50 శానిటరీ ప్యాడ్‌లు (2) ఫీడింగ్ నైటీ (3) లోదుస్తులు (4) బ్రష్ (5) చిక్కి(6) బిస్కెట్లు (7) డైపర్లు డిసెంబర్, 3వ తేదీ ఉదయం 11:00 గంటలకు "ఏరియా హాస్పిటల్, కొండాపూర్" లో తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం, రంగారెడ్డి జిల్లా సభ్యులు మరియు టీజీవోల కేంద్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రసవించిన నిరుపేద తల్లులకు ఈ కిట్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్, కొండాపూర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అనురాగిణి, సూపరింటెండెంట్ డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్ఎంఓ, డాక్టర్ అనూష మరియు ఇతర సిబ్బంది సహకారం తో ఈరోజు ఈ కార్యమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి దీపారెడ్డి సెక్రటరీ శ్రీమతి సుజాత, శ్రీమతి శాంతిశ్రీ ట్రెజరర్ అతిదులుగా పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యమాలు చేయడం నిరుపేదలకు చాలా ఉపయోగం అని అన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని మరియు రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘంను ఆదర్శం గా తీసుకోవాలని, సంఘం సభ్యులను మరియు మరీ ముఖ్యం గా ఈ కిట్స్ ను డొనేట్ చేసిన శ్రీమతి శాంతిశ్రీ ని అభినందించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ శ్రీమతి రోజా, శ్రీమతి కవిత, శ్రీమతి తిరుమల, శ్రీమతి మాధురి, జ్యోతి తదితరులు పాల్గొని ఈ కిట్స్ ను పంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఇన్చార్జి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి గరీమ అగ్రవాల్ బుధవారం రోజున తనిఖీ చేశారు నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ కట్టుదిట్టం.

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిసరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఈరోజు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ సీఐ నరహరి, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మార్గదర్శకత్వంలో బృందం ఉదయం నుంచే పర్యటిస్తూ ట్రాఫిక్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని అమలు చేసింది.ఆటోలను అడ్డంగా నిలపడం, కూరగాయల వ్యాపారులు రోడ్డుపై ఆక్రమణలు చేయడం వల్ల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో అధికారులు వారికి ప్రత్యేకంగా సూచనలు చేశారు. రోడ్డు మధ్యలో వాహనాలు నిలపొద్దని, నిర్ణీత స్థలాల్లోనే నిలవాలని స్పష్టంగా ఆదేశించారు.కూరగాయల వ్యాపారులు కూడా రోడ్డుపై స్టాళ్లను విస్తరించకుండా, ప్రజలకు, వాహనాలకు ఇబ్బంది కలగకుండా క్రమబద్ధంగా వ్యాపారం నిర్వహించాలని సూచించారు.ట్రాఫిక్ సమస్యలు మళ్లీ రాకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని సీఐ నరహరి తెలిపారు. ప్రజలు, వ్యాపారులు సహకరిస్తే పట్టణం ట్రాఫిక్ సమస్యల నుంచి పూర్తిగా బయటపడగలదని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు.పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ఇలాంటి ట్రాఫిక్ కట్టుదిట్ట కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

# నామినేషన్ల కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని



**-కలెక్టర్ బి. సత్యప్రసాద్**

గొల్లపల్లి డిసెంబర్ 03 తెలంగాణ పత్రిక

గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం తొ పాటు చిల్వకోడూర్, తిరుమలాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈసందర్భనలో తాసిల్దార్ మహ్మద్ మాజీద్, ఎంపీడీవోరవీందర్ రావు, ఎంపీడిఓ ప్రదీప్, ఆర్ఐ జీవన్ పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి, జీవన్ అంగన్వాడి టీచర్ జల, అనంతలక్ష్మి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్యాల్షియమ్ లోపం వల్లే ఎముకల దృఢత్వం తగ్గుతుంది

**-డాక్టర్. లెక్కల విద్యా సాగర్ రెడ్డి**

నర్సంపేట డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ హాస్పిటల్లో దివ్యాంగులకు ఎముకలకు కి సంబంధించిన బి ఎం పి టి బోన్ మారో టెస్ట్ ఉచితంగా నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎముకలు దృఢత్వం కోసం కల్తీ లేని పాలు,పండ్లు,గుడ్లు,చేపలు నువ్వులు,వంటి వాటివి ఎక్కువ మొత్తంలో తీసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి కాలుష్యం సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ బి సింధు బిఎండి టెక్నీషియన్ సాయినాథ్, గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్స్ ఎ.రవి, బి, నాగిరెడ్డి, ఎన్ శ్రీను, జి.యువరాజు పాల్గొన్నారు.

## శ్రీరాముడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : నపారి చంద్రశేఖర్

కూకట్‌పల్లి డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)



గోవాలోని శ్రీ సంస్థాన్ గోకర్ణ పర్తగలి జీవోత్తమ్ మట్ కాన్కోనాలో ఇటీవలే ప్రారంభించిన దేశంలోని అతిపెద్ద శ్రీరాముడి విగ్రహాన్ని కూకట్ పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నపారి చంద్రశేఖర్ బుధవారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నపారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లవేళలా శ్రీరాముడి ఆశీస్సులు ఉండాలని, శ్రీరాముడి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. గోవాలోని అతిపెద్ద శ్రీరాముడి విగ్రహం దేశ ప్రజల్లో ఐక్యతకు చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3:

నియోజక వర్గ ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేశామని రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా ముందుకు సాగుతామని అన్నారు.

## ఘనంగా శరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక నాయకులు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నాయకులు తుమ్మేటి శరత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక నాయకులు కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ మహాగణపతి దేవాలయం వద్ద మేడి చెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోట్ల తిరుపతి, సందీప్, గణపతి రావు, ధర్మోల్ బాల కృష్ణ, ఈశ్వర్, రమేష్, విజయభాస్కర్ రెడ్డి, రాంపుల్లారెడ్డి, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## "విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడొద్దు

**-"పూర్ణిమ స్కూల్ సీజ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి"**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3:



షాపూర్ నగర్ పూర్ణిమ హై స్కూల్ సీజ్ చేయడం సరైన నిర్ణయం కాదని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు డా. శివరాత్రి యాదగిరి తీవ్రంగా ఖండించారు. చిన్నారిపై ఆయమ్మ చేసిన దాడి ఘటన హేయమైన చర్య అయినప్పటికీ, సిబ్బంది చేసిన తప్పిదంతో మొత్తం విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినేలా చర్యలు తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పాఠశాల సంవత్సరం మధ్యలో ఒక్కసారిగా స్కూల్‌ను మూసివేయడం వలన వేలాది విద్యార్థుల చదువుకు తీవ్రమైన భంగం కలుగుతోందని, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. చిన్నారిపై దాడి చేసిన ఆయమ్మతో పాటు నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కానీ నిరపరాధ విద్యార్థులను రోడ్డుపైకి త్రోసే విధంగా నిర్ణయాలు చేయొద్దని స్పష్టం చేశారు. విద్య శాఖ అధికారులు మరోసారి పునరాలోచించి, ప్రస్తుత విద్యాసంవత్సరం పూర్తయ్యే వరకు పాఠశాలను కొనసాగించేందుకు అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రూ.50 వేలకు మించి నగదు తీసుకువెళ్ళకూడదు

**-మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్..**

మణుగూరు డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక..



స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళి ప్రకారం అధిక మొత్తంలో నగదు తో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో సరైన పత్రాలు వెంట పెట్టుకొని తీసుకెళ్లాలని మణుగూరు తాసిల్దార్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం నియమించిన ఎన్నికల కొడుకు విరుద్ధంగా ప్రజలు తమ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో యాభై వేల రూపాయల కంటే ఎక్కువ నగదు తమ వెంట తీసుకువెళ్తే ఇబ్బంది పడే అవకాశం ఉందని తహసిల్దార్ నరేష్ తెలిపారు. కోడ్ అమలులో ఉన్న విషయం చాలా మందికి తెలియక సాధారణ పరిస్థితుల మాదిరిగా నగదుతో ప్రయాణం చేస్తే అధికారులు పట్టుకుని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. పక్కా ఆధారాలతోనే 50 వేలకు మించి నగదును తీసుకువెళ్లాలని సూచించారు. తనిఖీ కేంద్రాల వద్ద సరైన ఆధారాలు చూపించకపోతే ఆ నగదును సీజ్ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ముధోల్:03డిసెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని భవిత వీలీన విద్య వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రమణారెడ్డి హాజరై మాట్లాడారు. సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు అందిస్తున్న కార్యక్రమాల గురించి తెలియజేశారు. అనంతరం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శివ కుమార్,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు, ఉపాధ్యాయులు సాయి కృష్ణ,రాజ్ కుమార్, ఐఈఆర్టీ విజయ్ కుమార్ తోపాటు పోషకులు తదితరులు పాల్గొన్నారు.ద

# వీణవంకలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**-మండల విద్యాధికారిణి శోభారాణి..**

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక).



సమగ్ర శిక్ష తెలంగాణ కరీంనగర్ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని భవిత కేంద్రము వీణవంక నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి ఎస్ .శోభారాణి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగ పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్సు , ఎస్కార్ట్ అలవెన్సు, గర్ల్స్ స్టైపెండ్, అండ్ రీడర్ అలవెన్సు అందించడము జరుగుతుంది . ఫిజిఒథెరపీ సర్వీసెస్, స్పీచ్ థెరపీ సర్వీసెస్ అండ్ డైలీ ఆక్టివిటీస్ నిర్వహించడం జరుగుతుంది. కావున విద్యార్థులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి తో పాటు వీణవంక స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పి అశోక్ రెడ్డి ఐ ఈ ఆర్ పి లు ముత్యాల రాజ్ కుమార్, సిహెచ్ శ్రీనివాస రాజు స్పెషల్ ఎడ్యుకేటర్ ఎ శ్రీనివాస రెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సంతోష్ రాణి, రూపలేఖ, నాగిరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సదాశివపేట డిసెంబర్ 3( తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద హిందూ దేవుళ్ళపై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్వార్ధ రాజకీయాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ, హిందువులను ఉద్దేశించి హిందూ దేవుళ్ళపై అనుచిత వాక్యాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పురాన్ సింగ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు కూచని సతీష్ కుమార్,పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శివలింగం, కార్యదర్శి భవాని ప్రసాద్, నాయకులు

# వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఓ రైతు నుండి 20,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్ శ్రీనివాస్

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,03 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు ఓ రైతు నుంచి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సర్వేర్ శ్రీనివాస్ ను పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి నరేందర్ తెలిపారు మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు తన 20 గుంటల భూమిని డిజిటల్ డిజిటల్ సర్వే చేయాలని సర్వేయర్ శ్రీనివాస్ దగ్గరికి వెళ్లగా సర్వేయర్ గుంటకు వెయ్యి రూపాయల చొప్పున 20000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ఆశ్రయించగా బుధవారం మెదక్ ఏసీబీ డిఎస్పి నరేందర్ ఆధ్వర్యంలో సర్వే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు ప్రస్తుతం డీఎస్పీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో విచారణ జరుపుతున్నారు పూర్తి వివరాలు 4 గంటల లోపు వెల్లడిస్తామని డిఎస్పి తెలిపారు

# టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు.

సదాశివపేట డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణ 23వ వార్డులో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు 40 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజ్ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధులు ఉపయోగించడం జరిగిందని, స్థానిక అవసరాలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ లకు 23వ వార్డు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విద్యాసాగర్ రెడ్డి, నాయకులు అర్జున్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బిజెపి ల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

భిక్కనూరు, డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం లోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి రాములు ,బాలరాజు, రాజకుమార్, బిజెపి నుంచి సాయిరాం గౌడ్ ,హర్షవర్ధన్ రెడ్డి ,శ్రీమన్, దీపక్, సాగర్ గౌడ్, చందు, సతీష్ లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి చేర్చుకున్నారు, ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి పార్టీలో కి చేరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్కనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, జిల్లా నాయకులు కుంట లింగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నామినేషన్లు వేసిన అభ్యర్థులను ప్రలోభాలకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

డిసెంబర్,3 గద్వాల్ (తెలంగాణ పత్రిక)



గద్వాల్.సర్పంచ్ ఎన్నికల కోడ్ అమల్లో ఉందిఎన్నికల నియమావళిని అందరు పాటించాలి గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ గద్వాల నియోజకవర్గ పరిధిలో మొదటి విడత సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియలో గద్వాల,ధరూర్,కేటి దొడ్డి,గట్టు నవంబర్ 29తేదిన ముగియగా రెండో విడతలో మల్దకల్ మండలం నిన్నటితో నామినేషన్ల పర్వం ముగిసిందికగా గద్వాల సర్కిల్ పరిధిలో అయిదు మండలాల్లో కలిపి 132పంచాయతీలకు గాను సర్పంచ్ అభ్యర్థులు,వార్డు నెంబర్లు నామినేషన్లు వేశారుఈ సందర్భంగా గద్వాల సర్కిల్ ఇనస్పెక్టర్ టంగుటూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ గద్వాల సర్కిల్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నాదని ఎవరైన సరే ఎన్నికల నియమావళిని అనుసరించాలని ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులను ఎవరైన ప్రలోభాలకు గురిచేసిన,నామినేషన్ల వెనుకకు తీసుకోవాలని భయపెట్టిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారుఎన్నికలు జరిగే ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేయడానికి అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు సహకరించాలని కోరుతూ గద్వాల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను జరిగే విధంగా అందరు సహకరించాలని తెలుపుతూ మీ గ్రామాల్లో ఎవరైన ప్రలోభాలు,భయాందోళనలు, ఇబ్బందులు గరిచేసిన మీ మండలాల ఎస్ఐ లా నెంబర్లకు తెలపాలని తెలుపుతూ గద్వాల పోలీసులు మీకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటారని గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ పేర్కొన్నారు

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు రాఘవ ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గూగులోత్ రాఘవ ఇటీవల జరిగిన ఉమ్మడి కరీంనగర్ జోనల్ స్థాయి అండర్ 14 ఇయర్స్ క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని ఈనెల 5వ తేదీ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటాడని వ్యాయామ ఉపాధ్యాయుడు దాని నరేష్ తెలిపారు రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం ఉపాధ్యాయ బృందం అభినందించారు

# రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు ఎంపికైన సెయింట్ థెరిస్సా విద్యార్థి

ఆత్మకూర్: డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక):




రాష్ట్రస్థాయిలో అండర్ 14 క్రికెట్ పోటీలకు ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాల నుండి 8వ తరగతి చదువుతున్న వేల్పుల లెనిన్ తేజ ఎంపికయ్యారని బుధవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రోస్ మేరీ, వైస్ ప్రిన్సిపల్ రోస్మీ ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయికి ఎంపికైన లెనిన్ తేజాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెయింట్ తెరిస్సా పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఆటలలో ప్రావీణ్యం పొందేందుకు నిష్ణాతులైన ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లను నియమించామని తద్వారా అన్ని విధములైన ఆటలలో ప్రతిభ కనబరిచే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన

**-నల్ల నీరజ సతీశ్ రెడ్డి**

గొల్లపల్లి డిసెంబర్ 03,తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా నల్ల నీరజ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా అని స్థానికంగా తాను ప్రజల్లోనే ఉంటూ గ్రామ యువత సమక్షంలో అభివృద్ధి పనులు చేపడతాను గ్రామంలో ఇండ్లు లేని పేద వారికీ ఇండ్ల నిర్మాణాలకు కావాల్సిన నిధులు వచ్చేలా చూస్తానని , గ్రామంలో సమస్యలు త్రాగునీరు,రోడ్లు మరియు మురికి కాలువలు మరిన్ని సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించేలా తగు చర్యలు తీసుకొంటాను అని ఆమె ప్రజలకు తెలియజేశారు యువత అలోచించి ఓటు వేయాలని నేను ఒక మహిళగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యల పైన ఎప్పటికప్పుడు తాను సమస్యలు పరిష్కరిస్తానని అని, గ్రామ ప్రజలు గ్రామం లోని యువత మద్దతు కోరుతూ ఈ సారి తనకు అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవాలని నల్ల నీరజ సతీష్ రెడ్డి, గొల్లపెల్లి ప్రజా నీకానికి ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

# వరి కొయ్యలు కాల్చి వేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని

**-వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి**

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,03 (తెలంగాణ పత్రిక):



వరి కొయ్యలు కాల్చి వేయడం వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు. మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలోని వరి పంట పొలాలను బుధవారం వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి సందర్శించారు. వరి కోయలు కాల్చి వేయడం వల్ల జరిగే అనర్థాలను రైతులకు వివరించారు. వరి కోయలు కాల్చి వేయడం వల్ల భూమిలో పోషకాలు తగ్గిపోతాయని సూక్ష్మజీవులు చనిపోవడంతో రైతులకు నష్టం ఏర్పడుతుందని పేర్కొన్నారు. భూమిలో వరి కోయలు కలియ దున్నడం ద్వారా భూమికి లాభం చేకూరుతుందని రైతుకు పెట్టుబడి తగ్గి దిగుబడి వస్తుందని తెలిపారు

# సీఎం బహిరంగ సభ పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేయడం వివిధ పోలీస్ స్టేషన్లో ఉంచడం తీవ్రంగా ఖండిస్తున్నాం

**-భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి**

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.03

అభివృద్ధి అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదు ప్రజా పాలన ఉత్సవాలు అంటే ప్రయాణికులను ఇబ్బంది కలిగిస్తూ బస్సులను నడవకుండా చేయడం కాదు రోడ్లపై పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడమే ప్రజా పాలన గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను మించి నియంత పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన అక్రమ అరెస్టులు మరియు అరెస్టు చేసిన నాయకులను వివిధ ప్రాంతాల్లో తరలించడం ఏమాత్రం కూడా ప్రజాస్వామ్యం పోనీ చేసిన విధంగా ఉంది బస్సు లు నడవక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు మరియు హుస్నాబాద్ ను దిగ్భంధం చేసి వాహనాలను గాని ప్రజలను గాని ఇష్టానుసారంగా రూట్ మార్చడంపై భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా ఒక ప్రకటనలో ఖండించడం జరుగుతుంది ముఖ్యంగా ఉస్నాబాద్ నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ యందు రెండు సంవత్సరాల ప్రజాపాలన సందర్భంగా మరియు అభివృద్ధి పేరుతో స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు బహిరంగ సభ రోడ్డు ప్రక్కన పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం ఇదేనా ప్రజా పాలనా అని అడగడం జరుగుతుంది అలాగే ప్రజాపాలన ఉత్సవాలు చేస్తే ప్రైవేటు బస్సులు తెప్పించుకోవాలి గాని నిత్యం ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులను ఇబ్బంది కలిగించడమేనా ఒక ఆర్టీసీ రవాణా శాఖ మంత్రి ఉండి ఆర్టీసీని దుర్వినియోగం చేయడం నియోజకవర్గం ప్రజల్ని కాకుండా వివిధ జిల్లాల నుండి వచ్చే వారికి ఆర్టీసీ సౌకర్యం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడి బస్టాండ్ల యందు పడిగాపులు కాయ వలసిన పరిస్థితి ఏర్పడ్డది. ఇదేనా ప్రజా ప్రభుత్వమని మంత్రివర్యులు ఉన్న ప్రభాకర్ గారిని అడగడం జరుగుతుంది. అభివృద్ధి పేరు మీద శంకుస్థాపన పేరు మీద రెండు సంవత్సరాల ప్రభుత్వ పరిపాలన పేరు మీద బహిరంగ సభలు పెడితే ఎక్కడో దూర ప్రాంతాల పెట్టాలి గాని రోడ్డుకు ప్రక్కన పెట్టి పోలీసుల ఔట్ పోస్టులు పెట్టి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులను మూసివేసి బహిరంగ సభ పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాము ఈ రహదారులు మూసివేయడం వల్ల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవు కావాల్సింది వచ్చింది పోలీసుల డైవర్షన్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగింది. రెండు సంవత్సరాల నుండిఅభివృద్ధి శంకుస్థాపనలు తప్ప ఎక్కడ పూర్తిగా పనులైన పరిస్థితి లేదు దాని గురించి పట్టించుకునే పరిస్థితి మంత్రివర్యులకు లేదు దానికి నిధులు లేవు కేవలం కాగితాలకే పరిమితమై శంకుస్థాపనలకే పరిమితమైన



శంకు బోర్డులుగా మారినాయి కాబట్టి ఇప్పటికైనా ప్రజల యొక్క ఇబ్బందులను గురి పెట్టుకొని రాబోయే కాలంలో ఇలాంటి బహిరంగ సభలు నిర్వహించద్దని ఒక ముఖ్యమంత్రి బహిరంగ సభకు వస్తే ప్రతిపక్షాలను రెండు రోజుల నుండి అరెస్టు చేసి వివిధ పోలీస్స్టేషన్లో పెట్టడమే ప్రజా పాలన ప్రజా సమస్యల గురించి ముఖ్యమంత్రి దృష్టికి ప్రతిపక్షాలు తీసుకొని వెళ్ళకూడదు రెండు రోజుల నుండి ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి నిర్బంధంగా వివిధ పోలీస్ స్టేషన్లో ఉంచడం భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తున్నాము

# పంతులుతండా గ్రామ ప్రజలకు

**- లావుడ్య చిన్నా అను నేను, మీ సేవలో నిలబడటానికి సర్పంచిగా పోటీ చేస్తున్నాను.**

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.03

మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి, పారదర్శకమైన, నిజాయితీతో కూడిన పాలన అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నాను.

నా ప్రధాన ఐదు హామీలు:

శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన పల్లె:

ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం.

పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దోమలు, ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడం.

ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీరు:

ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన, శుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం.

వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం.

పక్కా రోడ్లు, మెరుగైన రవాణా:

గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గత మట్టి రోడ్లను కూడా పక్కా సిమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చేయడం.

రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేపట్టడం.

విద్య మరియు యువత సాధికారత:

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం.

యువత కోసం నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం.

పారదర్శక పాలన (డబ్బు దుర్వినియోగం ఉండదు):

ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం.

గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం, ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం.




నన్ను గెలిపిస్తే, నేను కేవలం పాలకుడిగా కాకుండా, మీలో ఒకడిగా, మీ సేవకుడిగా ఉంటానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను.

మీ ఆశీస్సులు ఒక్కసారి నా పైన నమ్మకం పెట్టి రాబోయే ఎలక్షన్లలో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను..

# జిల్లాలో స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీసు సిబ్బంది పనిచేయాలి

**-ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా పకడ్బంది ప్రణాళికతో పోలీసు విధులు**

**-ఎన్నికల విధులు, విధివిధానాలపై పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంతో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న పోలీస్ సిబ్బంది య్యొక్క ఎన్నికల విధులు, విధివిధానాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలపై ఖమ్మం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కిసాన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియంత్రణలో క్రమశిక్షణకు లోబడి పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిపై సమగ్ర అవగాహన ఏర్పర్చుకుని, ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రవర్తన నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని నిలువరించేందుకు ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకుంటోందని గ్రహించాలన్నారు. స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్స్, సరిహద్దు చెక్ పోస్టులు,రూట్ మొబైల్ పార్టీలు, ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు సందర్భంగా నిర్వహించే విధులలో పూర్తి అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల సభలు, సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం లేకుండా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని, బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలను నియంత్రించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐలు రాజు, మురళి, రూరల్ డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొట్టిన కారు...ముగ్గురు యువకులు మృతి

**-గాయపడిన వారిని సత్తుపల్లి హాస్పిటల్ కు తరలించిన పోలీసులు**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)







బుధవారం తెల్లవారుజామున TG 04 A 4744 టాటా ఆల్ట్రోజ్ కారులో వియం.బంజర్ వైపు నుండి సతుపల్లి వెళ్తు కిష్టారం, అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ (18సం) మార్సకట్ల శశి, (11సం) చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ (25 సం)అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు యువకులు తలారి అజయ్, ఇమ్రాన్ లకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులను సత్తుపల్లి హాస్పిటల్ కు తరలించి బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు. ప్రమాదానికి సంబంధించి విచారణ జరుపుతున్నట్టు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.

# అవకాశం ఇవ్వండి .. గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య - శ్రీనివాస్**

ముధోల్:03డిసెంబర్(తెలంగాణ పత్రిక)



అవకాశం ఇవ్వండి.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అష్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య - శ్రీనివాస్ కోరారు. బుధవారం సర్పంచ్ గా రావుల లావణ్య- శ్రీనివాస్ తోపాటు వార్డు 01 మిద్ద ప్రమీల- సురేష్,వార్డు 02 గడ్డం వినోద్,వార్డు03 కౌడల్లా చిన్నన్న, వార్డు 05 బాసర గంగన్న, వార్డు 06 బొంగు సంతోష్,07, వార్డు సుర్గుల సావిత్ర, 08 వార్డు బ్యాగరి జ్యోతి దయాకర్, 09 వార్డు శంభు లక్ష్మి భోజన లు వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రావుల లావణ్య - శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో గ్రామ అభివృద్ధికి చేసిన పనులను ప్రజలు గుర్తించాలన్నారు. అవకాశం ఇస్తే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచేందుకు సేవకునిగా పనిచేస్తానని తెలిపారు. అంతకుముందు నామినేషన్ వేసేందుకు భారీగా ప్రజలచే ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి వెళ్ళి విజయవంతంగా నామినేషన్ వేశారు.

# అర్ధరాత్రి బస్సు ప్రమాదం. తృటిలో తప్పిన ప్రమాదం.

**-నేరడిగొండ మండలంలో ఘటన.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 03 :-




అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని దూదిగామ గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి బస్సు ప్రమాదం జరిగిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వెళుతున్న బస్సు... హైదరాబాదు నుండి నాగపూర్ వెళ్తున్న ఐచర్ వ్యాను ఢీకొన్నాయి. బస్సు ముందు భాగం స్వల్పంగా దెబ్బ తిని ముందు అద్దం పగిలిపోయింది. ఈ ప్రమాదం జరగడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారని ప్రయాణికులు క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

# వీణవంక లో మొదలైన నామినేషన్ల పర్వం

**-నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నికల అధికారులు...**






వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 3 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలో మూడో విడతలో డిసెంబర్ 17న జరగనున్న సర్పంచ్ వార్డ్ మెంబర్ల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ బుధవారం మొదలయింది. ప్రక్రియలో భాగంగా నామినేషన్ పరిశీలించేందుకు ఎలక్షన్ అబ్జర్వర్ వి వెంకటేశ్వర్లు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ డి శ్రీనివాస్ వల్భాపూర్ గ్రామంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ గురువారం, శుక్రవారం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఎన్నికల అధికారుల వెంట ఎంపీడీవో శ్రీధర్, మండలాధికారులు ఉన్నారు. గ్రామాలలో నామినేషన్ కేంద్రాలలో గ్రామ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు,బీ ఎల్ వోలు, పోలీస్ సిబ్బంది, జిపి సిబ్బంది తదితరులు సేవలందిస్తున్నారు.

# బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన వీరారెడ్డిపల్లి గ్రామ మాజీ వార్డ్ సభ్యుడు కనకరాజు

**-కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా కండువా కప్పింపు**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యుడు కనకరాజు బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ నాయకత్వం ఆశించిన విధంగా వ్యవహరించడం లేదని భావించిన కనకరాజు, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ దిశ సరిదిద్దే శక్తిగా కనిపిస్తోందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ స్వయంగా కండువా కప్పి కనకరాజును పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాట శ్రీనివాస్ గౌడ్, గ్రామ స్థాయిలో ప్రజా సేవకు అంకితభావంతో పని చేసిన నాయకులు కాంగ్రెస్‌లోకి రావడం పార్టీకి శక్తి వంతంగా మారుతుందని అన్నారు. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కనకరాజు చేరికతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కానుందనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న రాజు పంతులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 3



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ (రాజు పంతులు) బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు ఆయనను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం రాజు పంతులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రజాహితం మా అభిమతం అనే వాట్సప్ గ్రూపును ప్రారంభించి పట్టణ సమస్యలను పరిష్కరించడానికి నా వంతు కృషిని నా ప్రజల యొక్క సహాయ సహకారాలతో నెరవేర్చడం జరిగింది ఇకముందు కూడా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తో కలిసి నడుస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి దోహదం పడుతుందని సంకల్పంతో పార్టీలో చేరడం జరిగిందని అభివృద్ధి విషయంలో అందరూ కలిసి ముందుకు రావాలని కోరారు తనను పార్టీలోకి రావడానికి ఆహ్వానించిన కొండూరి రవీందర్ రావు మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి యాదవ్ తో పాటు ఇతర బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జనగామ డిసిపి

దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ క్లస్టర్ పాయింట్లను బుధవారం జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరుప్పుల, కోలుకొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ క్లస్టర్ పాయింట్లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య, పాలకుర్తి సిఐ జానకిరామ్ రెడ్డి,దేవరుప్పుల ఎస్సై ఊర సృజన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు శివాలయంలో అయ్యప్పకు ఘనంగా అభిషేకం

మణుగూరు డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక.



మణుగూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం మహాశివుని సన్నిధిలో శ్రీధర్మశాస్త కు అభిషేకం,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామచంద్రమూర్తి, పురోహితులు అద్వైత్ శర్మ గురుస్వామ అష్టాదశ (18) ద్రవ్యాలతో అయ్యప్ప స్వామికి తోటి అయ్యప్ప స్వాములచే అభిషేకం ఘనంగా నిర్వహించారు.అయ్యప్పలు మరియు భక్తుల నడుమ స్వామి వారి అభిషేకం విశేషంగా జరిగింది.,కార్తీక మాసం నుండి ప్రతి బుధవారం అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్నారని, ఈ యొక్క విశేషమైన అభిషేకంలో పాల్గొనడం తమకెంతో ఆనందాన్ని కలిగిస్తుందని అయ్యప్ప స్వాములు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే తమ చేతితో స్వయంగా అయ్యప్పకు అభిషేకం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని భక్తులు తెలిపారు.ఈ అభిషేక కార్యక్రమంలో, మన్నే మధు స్వామి, కామాద్రి ప్రశాంత్, స్వామి కన్నె,కత్తి,గంట,గద,పెరు, గురు స్వాములు మరియు అధిక సంఖ్యలో గ్రామప్రజలు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు పలు అంశాలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు.ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని, డ్రైవర్ సీటు పక్కన ప్రయాణికులు కూర్చోరాదని అన్నారు. ఆటోను కండిషన్‌లో ఉంచుకునేలా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగితే వారిని ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. ఆటోలకు హైఓల్టేజీ బల్బులు అమర్చి ఎదురుగా వచ్చే వారికి ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురైతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రామకృష్ణాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్న గాదే నాగలక్ష్మి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

చింతకాని మండలం: రామకృష్ణాపురం గ్రామ వాస్తవ్యులు గాదే నాగలక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో రామకృష్ణాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను గ్రామంలో ప్రజల అండదండలతో గెలుపు బాటలో నాగలక్ష్మి అని గ్రామంలో ప్రజల అండదండలతో గ్రామ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు అదేవిధంగా రామకృష్ణాపురం వార్డు మెంబర్లు గా 1వ వార్డు నెంబర్ తూము అంజయ్య, 2వ వార్డు బత్తుల ఇందు, 3వ వార్డు కొర్లపాటి చిరంజీవి, 4వ వార్డు పగిడిపల్లి రామారావు, 5వ వార్డు పాలకుర్తి ప్రమీల, 6వ వార్డు పిన్నెల్లి ధనమ్మ, 7వ వార్డు సేలం బలరామకృష్ణ, 8వ వార్డు పోతురాజు వరలక్ష్మి, 9వ వార్డు గండారపు రాధమ్మ, 10వ వార్డు షేక్ నస్రీన్, సర్పంచ్ అభ్యర్థి భర్త కాదే 11వ వార్డు మెంబర్ గా గాదె రామారావు, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిరపతి గోవిందరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము అంజయ్య, తూము కోటేశ్వరరావు తదితరులు రామకృష్ణాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని అన్నారు



## దేశ స్థాయిలో జరిగే సైన్స్ ఫెయిర్ కి ఆహ్వానం పొందిన భిక్కనూరు ఉపాధ్యాయుడు

భిక్కనూరు, డిసెంబర్ 03 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తమ్మల రాజు ఎంపిక కావడం జరిగింది, చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో డిసెంబర్ 06 తేదీ నుంచి జరుగనున్న ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (IISF) 2025 కు దీనికి సంబంధించిన ఆహ్వానం భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ, సైన్స్ మరియు టెక్నాలజీ మంత్రిత్వ శాఖ నుంచి లేఖ అందడం జరిగింది. ఈ ఎంపిక ప్రక్రియ విద్యావేత్తలు,ఉపాధ్యాయులు వారు సమర్పించే ప్రాజెక్ట్‌లు, వారి నైపుణ్యాలు ("విజ్ఞాన సే సమృద్ధి: ఆత్మనిర్భర్ భారత్ కోసం") వంటి అంశాలు పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా ఈ ఎంపిక కార్యక్రమం జరుగుతుంది. ఈ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం "విజ్ఞాన్ సే సమృద్ధి: ఆత్మనిర్భర్ భారత్ కోసం" (ఆత్మనిర్భర్ భారత్ కోసం విజ్ఞానం ద్వారా సుసంపన్నత) సృజనాత్మకతను ప్రేరేపించడానికి మరియు శాస్త్రీయ ఉత్సుకతను ప్రోత్సహించడానికి రూపొందించబడిన ఏకీకృత జాతీయ వేదికపై శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, విద్యావేత్తలు, విద్యార్థులు, పరిశ్రమ నాయకులను,కమ్యూనికేషన్లు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం IISF-2025 లక్ష్యంగా నిర్వహిస్తుందని రాజు తెలపడం జరిగింది.



ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, మండల విద్యాధికారి రాజ గంగారెడ్డి, ఉపాధ్యాయులు భవాని,సరిత,ప్రసన్న, శ్రీమతి అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ కి హ్యాండ్ ఇచ్చి కారెక్కిన 15కుటుంబాలు

-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 3

దమ్మపేట(మండలం), మల్కారం మరియు రాచూరీపల్లికి చెందిన సుమారు 15కుటుంబాలు ఈరోజు కాంగ్రెస్ పార్టీని వీడి అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు మెచ్చా .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలు తెలుసుకుంటున్నారని...అందరికి సమర్ధవంతంగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని సూచించారు.

పార్టీలో చేసిన వారిలో :-

మల్కారం:- దేరంగుల ప్రసాద్, చాకిన్, మక్కెల వేణు, ఈర్ల అశోక్, నాయుడు శివ, మాతుకురి చంద్ర శేఖర్ తదితరులు..

రాచూరుపల్లి:- సోడెం ముత్యాలరావు, కుంజా విజయ రావు, సోయం ముత్యాలరావు, కుంజ వెంగల్ రావు, నాగరాజు తదితరులు. .ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్అధ్యక్షులు దొడ్డ రమేష్, మల్కారం సర్పంచ్ అభ్యర్థి మెచ్చు లలిత, అంకత ఉమా మహేశ్వరరావు, జలగం వాసు, రూప్ సింగ్, రావుల శ్రీను, బద్దె కృష్ణయ్య(టీడీపీ), రావూరి వీరయ్య, నల్లపు నాగేంద్ర, బాలాజీ, మురళి, మెచ్చు ప్రసాద్, సున్నం సత్యనారాయణ, మడివి బాబు,



కొంద్రు నాగేష్, బత్తుల మురళి, నల్లపు మోహన్ రావు, శ్రీను, బద్దె కృష్ణయ్య, పొట్ల వెంకటేష్, మారేష్, మల్లాది వంశీ, కుర్సం మహేష్, తిరువీధుల దన్ రాజ్, తిరువీధుల వంశీ, వీర స్వామి, బాబు రావు, ఆనంద్, గోవింద రావు, బాలకృష్ణ, మోహన్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక

- సంక్షేమ పథకాలు వలనే చేరుతున్నారు భోగిన బోయిన కోటేశ్వరరావు
- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గంలో, చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామస్తులు శాసనసభ్యులు జారె ఆదినారాయణ సూచనల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు బోగినబోయిన కోటేశ్వరరావు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు కేటాయించి కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదల పక్షాన నిలబడుతుంది అని నిరుపేదలకు ఉచిత కరెంటు అందించి పార్టీలకు అతీతంగా అందరిని సమానంగా చూస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతున్న తరుణంలో రావికంపాడు గ్రామంలో అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో కి రావాలని నిర్ణయించుకొని బుధవారం అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.



## దమ్మపేట పంచాయతీ గెలుపే లక్ష్యం-బిఆర్ఎస్ ఆదేశాలు





-బిఆర్ఎస్చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ వెళ్ళండి
-నాయకులందరూ సమన్వయంతో పని చెయ్యాలి
-దమ్మపేట పంచాయతీ కొట్టాల్సిందే
-దమ్మపేట పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ గా దారా మల్లికార్జునరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 3

అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేటలో పంచాయతీ నాయకులతో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సమావేశమైనారు.ఈ సందర్భంగా దమ్మపేట పంచాయతీ ఎన్నికల ఇంచార్జ్ గా మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మెచ్చా ప్రకటించారు.అలాగే సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని. దమ్మపేట పంచాయతీ పరిధిలో సుమారు సీసీ రోడ్ల నిర్మాణం, కోర్టు ఏర్పాటు,సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరు, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డ్, హెల్త్ సబ్ సెంటర్ వంటి ఎన్నో పనులు చేశామని వాటన్నిటిని ప్రజలకు వివరించడంతో పాటు మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన మోసాలను కూడా ప్రజలకు తెలియజేయాలని. 2ఏండ్లుగా గ్రామాలను ఎందుకు ఎండబెట్టారో ఎన్నికలు రాగానే గ్రామాలమీద ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందో ప్రజలకు అర్థం అవుతుందని. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సిట్. స్టాండ్ తప్ప ఇంకేమి ఉండదని. అదే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గల్లా పట్టి పనులు చేపిస్తారని. బిఆర్ఎస్నా యకులు కూడా సమన్వయంతో పని చేసి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అనంతరం యార్లగడ్డ ఏసు బాబు తండ్రి యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఇటీవలే స్వర్గస్థులు అవడంతో వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, మండల బి.ఆర్.ఎస్పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ బాబు, గాజుబోయిన ఏసుబాబు, యార్లగడ్డ శ్రీను, పాకనాటి శ్రీను, పసుమర్తిరామ్భద్రం, రూపా రాంబాబు, శేషాద్రి, సున్నం శ్రీను, భవాని, సాయి, ఆనంద్, రాజు ,తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యానికి ఐదు సూత్రాలు

**– పిల్లల ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ కె వి కృష్ణారావు**

తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : టేకులపల్లి గురుకులంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. సంస్థ అధ్యక్షులు గరిదేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన పిల్లల ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే 5 సుత్రాలు పాటించాలిఅన్నారు. ఈ 5 సుత్రాలు సమతుల్య ఆహారం , ప్రశాంతమైన నిద్ర , శారీరక శ్రమ , పరిశుభ్రత , వినోదం అని ఆయన పేర్కొన్నారు. సమతుల్య ఆహారం అంటే విటమిన్స్ , మినరల్స్ , పీచు పదార్థాలు , పిండి పదార్థాలు , మాంసం కృతులు , కొవ్వు పదార్థాలు సమపాళ్ళలో ఉండాలన్నారు. పిల్లల ఎదుగుదలకు మూడు రకాల ఎలిమెంట్స్ అవసరం అని ఆయన తెలిపారు. ఐరన్ , క్యాల్షియం , జింకు . యాపిల్ గాని బెల్లం గాని ఖర్జూర పండ్లు , పాలకూర , మటన్ , బీట్రూట్ , మునగాకు , కిస్ మిస్ లు ఎంటివి తీసుకుంటే ఐరన్ వస్తుంది అయన అన్నారు. నువ్వులు , తమలపాకులు , రాగిజావ లాంటివి తీసుకుంటే క్యాల్షియం లభిస్తుంది అయన పేర్కొన్నారు. బూడిద గుమ్మడికాయ గింజలు , సన్ఫవర్ గింజలు , పల్లీలు తినడం వల్ల జింకు వస్తది ఆయన తెలిపారు. ఇటువంటి పదార్థాలు తీసుకోవడం వల్ల చాలా వరకు జబ్బులు రాకుండా ఉంటాయని అయన అన్నారు . కావున పిల్లలకు రాగి జావను మజ్జిగలో గానీ బెల్లం వేసి తాపించాలి అని అయన తెలిపారు . నువ్వులు బెల్లం ఉండలు కలిపి తింటే ఐరన్ ఐరన్ మరియు



క్యాల్షియం వస్తాయన్నారు. ప్రశాంతమైన నిద్ర అంటే పిల్లలు 6 నుంచి ఎనిమిది గంటలు విధిగా నిద్ర పోవాలి అని అయన తెలిపారు. దీనివలన బాడీ అంతా రిపేర్ అయి రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహదపడుతుంది వివరించారు. శారీరక శ్రమ అంటే పిల్లలు ఉదయం పూట ప్రతిరోజు ఎండలో ఒక గంట సమయాన్ని కేటాయించి వాకింగ్ , రన్నింగ్ , సైక్లింగ్ , యోగ లాంటి వ్యాయామలు చేయాలన్నారు. దీనివలన శరీరం రిలీఫ్ అయ్యి హ్యాపీ హార్మోన్స్ విడుదల అయి మానసికమైన ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు . విటమిన్ డి వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఎటువంటి జబ్బులు రాకుండా ఉండటానికి దోహద పడుతుంది చెప్పారు. పరిశుభ్రత లో వ్యక్తిగత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత లు ఉంటాయన్నారు . వ్యక్తిగత పరిశుభ్రత అంటే శరీరానికి శుభ్రంగా ఉంచుకోవడం , గోర్లు కత్తిరించుకోవడం . ఎప్పటికప్పుడు చేతులను హ్యాండ్ వాష్ తో శుభ్రంగా కడుక్కోవడం వల్ల చాలా రకాల జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అని వివరించారు. పరిసరాల పరిశుభ్రత లో ఇంటి చుట్టుపక్కల పిచ్చి మొక్కలు , వేస్ట్ నీరు నిలవ లేకుండా చేయడం వల్ల



దోమలు ఉండవు . దాని వలన మలేరియా , బోదకాలు , డెంగు లాంటి జబ్బులు రాకుండా ఉంటాయి తెలియజేశారు. వినోదం అంటే పిల్లలను సంతోషం పరిచే సినిమాలు , టీవీలలో కార్యక్రమాలు గాని , కామెడీ దృశ్యాలు పిల్లలు చూడటం వల్ల ఆహ్లాదము సంతోషం కలిగి మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు అని ఆయన అన్నారు. దీంట్లో భాగంగా పిల్లలను అప్పుడప్పుడు పార్కు మరియు టూర్లకు తీసుకుని పోవడం వలన వాళ్ళ మానసిక ఆరోగ్యం మెరుగు అవుతుంది . అలాగే డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలి ఆయన హెచ్చరించారు. హాస్టల్లో ఉన్న పిల్లలకు ఎక్కువ శాతం ఎలర్జీ వస్తది కావున గజ్జి తామర రాకుండా ఉండాలంటే తడి దుస్తులు ధరించకూడదు . కావున పొడి దుస్తులు ధరించాలి అని తెలిపారు. ఒకవేళ వ్యాధులు వస్తే వెంటనే చర్మవ్యాధుల డాక్టర్ ను సంప్రదించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సునీత , వైస్ ప్రిన్సిపాల్ ఏ రీనాధారిదేవి , జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి స్వప్న లత , %ఁ% కే శైలజ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి మరియు టీచింగ్ స్టాఫ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు .

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి







**-దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు.**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఉపాధి హామీలో కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయాలని, అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయి. కాబట్టి వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగు జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటుచేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమాధికారి తుల రవి స్వాగతోపన్యాసం చేస్తూ దివ్యాంగులు ధైర్యంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యా%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ రోజు కార్యక్రమ ముఖ్య నేపథ్యం అయిన "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం" అనే నినాదం స్ఫూర్తిగా డి ఆర్ డి ఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే దివ్యాంగులైన చిన్నారుల్లో ప్రైమరీ ఇబ్బందులు ఉంటే డి ఆర్ డి ఏ ద్వారా ఏటూరునాగారం %ఁ% మంగపేట మండలాల్లో దివ్యా%శీ%గుల కొరకు ప్రత్యేక నైబర్ హుడ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటిల్లో ఒక స్పీచ్ థెరపిస్ట్, ఫిజియో థెరపిస్ట్ మరియు కౌన్సిలర్ లు ప్రతినెల 1వ 16వ తారీఖుల్లో మంగపేటలో అలాగే 8 వ, 23 వ తారీఖుల్లో ఏటూరునాగారం లో అందుబాటులో ఉంటారని కావున జిల్లాలో అవసరమున్న దివ్యాంగులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాం%శీ%గుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనతతో కాకుండా ధైర్యంగా లక్ష్యం వైపు అడుగువేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజంలో దివ్యాంగులు అంటే చిన్న చూపు ఉండేదని, సామాజిక అభివృద్ధి, అందరూ చదువుకోవడం తో ముఖ్యంగా దివ్యాంగుల్లో తమ హక్కులపై స్పష్టమైన అవగాహన, ఆత్మ గౌరవం పై బలమైన పట్టుదల ఏర్పడిందని అన్నారు. దివ్యాంగుల సంరక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు 2016వ సం.లో ప్రత్యేక చట్టాన్ని చేయడం జరిగిందని, ఈ చట్టాన్ని దివ్యాంగులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఈ చట్టంపై క్షేత్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, బ్యాంక్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా ఋణాలు మంజూరు చేసేలా చూడాలని, దివ్యాంగులకు ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని. సదరం క్యాంపులో దివ్యాంగ కమిటీ సభ్యులను భాగస్వామ్య%శీ% చేయాలని వారి డిమాండ్లతో కూడిన వివిధ అంశాలను జిల్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే దివ్యాంగులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేలా జిల్లాలో దివ్యాంగులకు క్రీడలు మరియు ఇతర స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించిన డి డబ్ల్యు ఓ, డి ఆర్ డి ఓ లకు ధన్యవాదాలు తెలిపారు. తదుపరి దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం %ఁ% వారి ఎదుగుదల కోసం అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం గతవారం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ ముఖ్య అతిథి చేతుల మీద మెడల్స్, బహుమతులు మరి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, ఏ పి డి లు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజారి మాణిక్యం, కనకం రాజు, సంఘం సభ్యులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర, కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సిపి ఓ ఓంకార్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకువెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**– ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**

కరీంనగర్ టౌన్,డిసెంబర్3(తెలంగాణ పత్రిక)



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ ప్రజలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తెలంగాణకు ప్రజలు రానివ్వరని రిపబ్లికన్ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువత, ప్రజలు,విద్యార్థులు, ఉద్యోగులు నిరుద్యోగులు, అందరు కలిసి తెలంగాణను సాధించుకొని, తెలంగాణను ఇప్పుడు ఆంధ్ర పెత్తందారుల నుండి విడిపించుకొని ఇప్పుడు మేము దేవలప్ అవుతుంటే నీవు రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఓర్వడం లేదు. ఎక్కడో ఆంధ్రప్రదేశ్లో కొబ్బరి చెట్లు ఎండిపోతే, తెలంగాణ ప్రజల వల్లనే, ఏపిలో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని అనడం మీ అమాయకత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో అడుగు పెట్టనివ్వమని కుతాడి శివరాజ్ హెచ్చరించారు. నువ్వు పిచ్చి పిచ్చి మాట్లాడితే ఆంధ్రప్రదేశ్ లో నమ్ముతారేమో కానీ. తెలంగాణ రాష్ట్రంలో ఎవరు నమ్మరు ఎందుకంటే తెలంగాణ ప్రజలు నిన్ను ఎప్పుడో మరిచిపోయారు. తెలంగాణ ఉద్యమం ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, కుల సంఘాలు, అందరూ కలిసి రాష్ట్రం కోసం శాంతియుతంగా ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మేధావులం మేము. ఆంధ్రప్రదేశ్లో సానుభూతితో అక్కడ కొంత గెలిచి మా తెలంగాణ ప్రాంతాన్ని కించపరచడం సరి కాదు నీకు రాజకీయం తెలియకపోతే తెలుసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని కించపరిచి మాట్లాడడం కరెక్ట్ కాదు ఇంకోసారి ఇలా మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు క్షమించరు. తరిమి తరిమి కొడుతాం హెచ్చరించారు వెంటనే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ)రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు.

## నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

ముధోల్:03డిసెంబర్(తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మూడో విడత నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సెన్ తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ తోపాటు తరోడ,ఎడ్ బిడ్, బ్రహ్మణ్ గావ్, బోరిగాం నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కావున స్థానిక ప్రజలు, నాయకులు గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు.నినాదాలు ధర్నాలు చేయకూడదని పేర్కొన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు. ఎన్నికలను సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ను కొనసాగుతున్నాయని తెలిపారు.

## నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని చూసి బిజెపిలోకి వలసలు

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి**

దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి బిజెపి పార్టీలోకి వలసలుగా చేరుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆ పార్టీని వీడి బిజెపిలో చేరగా కార్యక్రమానికి రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆయనకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలం నుంచి చాలామంది బిజెపి వైపే చూస్తున్నారన్నారు. దేవరుప్పుల మండలం లోని పలు గ్రామాలనుండి బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి చాలామంది కార్యకర్తలు చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీలో చేరిన దుర్గరాజుకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా దుర్గరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్, నాయకులు కాసాని సత్తయ్య, మూడ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలి : తూము నిఖిల్

కూకట్‌పల్లి డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి జనతానగర్ లోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో పవన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ పడి పూజా మహోత్సవానికి మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, యువనేత తూము నిఖిల్ కుమార్ బుధవారం హాజరై స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత తూము నిఖిల్ కుమార్ మాట్లాడుతూ, హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామివారి దయతో మూసాపేట్ డివిజన్ ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవానీ

– ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం కార్పొరేషన్ 49వ డివిజన్



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఈరోజు ఖమ్మం నగరంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో స్థానిక 49వ డివిజన్ వాస్తవ్యులు వెంపటి వెంకన్న మౌనిక దంపతుల కుమార్తెలు చి. కాంక్ష (శ్రీవల్లి) మరియు చి.తనుశ్రీల పుష్పాలంకరణ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి చిన్నారులను దీవించి ఆశీర్వదించిన ఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవానీ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త మున్నేన జగన్, 49వ డివిజన్ ముఖ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఒక కోటి 31 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

మల్లాపూర్ డివిజన్ పరిధిలో వెంకటరమణ కాలనీలోని పార్కులో 81 లక్షల రూపాయల తో అభివృద్ధి పనులకు బ్రహ్మపురి కాలనీ వెంకట రమణ కాలనీలో సుమారు 50లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకు స్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి కాప్రా సర్కిల్ డిఈఈ రూపా ఏఈ శ్రవంతి కాలనీ వాసులు రాపోలు సతీష్ ఉపేందర్ రావు శ్యామ్ సుందర్ రెడ్డి హరీష్ రెడ్డి వీరేశ్ స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ కుంటి కృష్ణ బోదసు లక్ష్మీనారాయణ తండా వాసుగౌడ్ నాగరం బాబు అల్లాడి కృష్ణ యాదవ్ భూమండ్ల శ్రీశైలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే హుల్గేరాను అభివృద్ధి బాటలో నడిపిస్తా.

– నరసింహా యాదవ్ ఉలిగేర సర్పంచ్ అభ్యర్థి

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: డిసెంబర్ 03 న్యూస్:



నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే నన్ను కన్న ఊరు రుణం తీసుకుం టారని హులిగెరను అభివృద్ధి బాట లో నడిపిస్తానని ఊరిలో ఉన్న సమస్యలను తీరు స్తానని. ఊరి సమస్యను తన సమస్యగా భావించి అందర్నీ ఆదుకుంటానని అందుకు తన ను సర్పంచ్‌గా గెలిపించాలని హులగేరా ప్రజల కు తెలంగాణ పత్రిక ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసిన బీజేపీ నాయకులు

– హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ల మాట్లాడిన రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతాం
– ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా హిందూ దేవులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం హోదాలో ఉండిహిందు దేవీ దేవతలపై అనుచిత వ్యాఖ్యానాలు చేయడం సరికాదని ఇలాంటివి మరొకసారి పునరుద్ధమైతే తప్పకుండా బుద్ధి చెబుతామని అన్నారు డివిజన్ అధ్యక్షులు ఫణీంద్ర మాట్లాడుతూ హిందూ బంధువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం తగదని ఆరు గ్యారెంటీలు ఏమైనాయి బీసీ రిజర్వేషన్ పేరిట ముస్లింలు బీసీలలో కలపడం అన్యాయమని మహిళలకు ఇచ్చిన మాట నెరవేర్చకుండా విద్యార్థుల భవిష్యత్తు ఆడుకుంటున్న రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్తారు అని చెప్పి ఇంకొకసారి హిందూ దేవి దేవతల పైన ఇటువంటి అనవసరమైన వ్యాఖ్యానాలు చేసినట్లయితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బలవంచారి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్



ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా డివిజన్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి యువమోర్చా నాయకులు ఆడెపురమేష్ మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ కృష్ణవేణి బిజెపి సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫకీర్ నర్సిరెడ్డి స్వామి గౌడ్ యువ నాయకులు వెంకట సాయి ముదిరాజ్, జయరాం, వినయ్ విక్రమ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్., సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్, సమక్షంలో బుదవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే



ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసు కుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 146 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1290 వార్డులు



స్థానాలకు, 1306 పోలింగ్ స్టేషన్‌ల లో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమై జేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసి గెలిపించండి ఆరూరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డి సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ ఆధ్వర్యంలో అరూరు గ్రామ సర్పంచి అభ్యర్థిగా పోలేపాక సుక్క ముత్యాలు మీడియాతో మాట్లాడినారు. అరూరు గ్రామ ప్రజలకు ఐదు సంవత్సరాలు గ్రామ ఉపసర్పంచిగా నేను పనిచేసిన అనుభవము నాకు ఉన్నదని. అరూరు ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్‌గా ఓటు ద్వారా



ఆశీర్వదించి మెజార్టీ ఓట్లతో గెలిపించాలని కోరినారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలోఆరూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి. రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ గొడ్డేటి సత్యం యాదవ్ రేక మత్స్యగిరి కొడితల కర్ణాకర్ కొప్పుల బాలరాజు పులగళ్ల మచ్చ గిరి బండారు మైపాల్ రెడ్డి పిట్టల సుధాకర్ సురగంటి నాగార్జున రెడ్డి పోలేపాక నరసింహ భక్తిని వెంకట్ సాయి రెడ్డి బొలుగుల రాజు జినుకల బాల నరసింహ జక్కుల మత్స్యగిరి బత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ఘనంగా

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం సహకార్ నగర్ ప్రాంతంలోని గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం మరియు ఎన్.పీ.ఆర్డ్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మానసిక దివ్యాంగుల అవగాహన ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు బలుసు మురళీ కృష్ణ విచ్చేసి ర్యాలీని ప్రారంభించి, దివ్యాంగుల సంక్షేమం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం చాలా ముఖ్యమని తెలిపారు. అదే విధంగా కార్యక్రమంలో ఎన్.పీ.ఆర్డ్ జిల్లా అధ్యక్షులు దోనవన్ నాగరాజ్, సంస్థ అధ్యక్షులు చట్టు నందిని లక్ష్మీనారాయణ,యాజమాన్య సభ్యులు సైదులు,పి. మంజుల,అలాగే మానసిక దివ్యాంగ పిల్లలు, తల్లిదండ్రులు, బృంద సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు



దివ్యాంగుల హక్కులు, వారి కోసం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సామాజిక బాధ్యతలపై ప్రజల్లో అవగాహన పెంపొందించారు.

## శ్రీకాంతచారి మరణం తోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు బీజం పడింది

– బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 3:(తెలంగాణ పత్రిక ):-

శ్రీకాంతాచారి మరణంతోనే తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఊపందుకుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలి అమరుడు బీసీ బిడ్డ శ్రీకాంత్ ఆచారి 16 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం వేల మంది విద్యార్థులు అందులోనా దళిత బడుగు బలహీన వర్గాల విద్యార్థులే బలిదానాలు చేసుకున్నారని కానీ వచ్చిన తెలంగాణలో మాత్రం అగ్ర కులాలకు చెందినవారు పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. సామాజిక తెలంగాణ ఏర్పాడినప్పుడే శ్రీకాంతచారి కి అసలైన నివాళి అని అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ సెక్రటరీ బాలాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శ్రీకాంతచారి కృషి చేశారని అన్నారు. ఈ



కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రం, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవి కిరణ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్, ఇంద్రం, రజక, పాల్గొన్నారు.

## సంగారెడ్డి 191 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జిల్లా కలెక్టర్

సంగారెడ్డి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

పంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరుకాని 191 మంది ఉద్యోగులకు కలెక్టర్ ప్రవీణ్య బుధవారం నోటీసులు జారీ చేశారు. ఐదవ తేదీన నిర్వహించే డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని లేనియెడల ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చర్యలు ఎన్నికల ప్రక్రియలు ఉద్యోగుల భాగస్వామ్యాన్ని నిర్దేశించడానికి జరిగినటువంటి మీటింగ్లో అందరూ తప్పకుండా హాజరు కావాలని లేనియెడల చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.



# మండలంలో పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

పరకాల డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ మొక్క జొన్న పరిశోధన స్థానం హైదరాబాద్ శాస్త్రవేత్తల బృందం గీసుగొండ మండలంలోని వివిధ గ్రామల లో మొక్కజొన్న కంది పంటలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త కోఆర్డినేటర్ డాక్టర్,ఏ.విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న తొలిదశలో ఆశించే కత్తెం పురుగు నివారణకు వేపనూనె 1500పిపిఎం 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసు కోవాలి అని సూచించారు. తీవ్రత ఎక్కువగా గమనిం చినట్లయితే క్లోరాంట్రానిలిప్రోల్ గుళికలు ఎకరానికి 4 కిలోలు మొవ్వులో వేసుకోవాలని సూచించారు.



మొక్కజొన్న విత్తే రైతులు జంట సాళ్ల పద్ధతిలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే ప్రస్తుతం కంది పంట పూత కాయ దశలో ఉంది. కందిలో ఆశించే మారుక మచ్చల పురుగు నివారణకు ఆసిఫేట్ 1.5 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిలీ, వేపనూనె (1500ppm) 5 మి.లీ .తో పాటు ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఎకరానికి 4-6 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు. రైతుసోదరులు వరి కొయ్యల ను కాల్చకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ను వేసు కుని కలియదున్నాలని సూచించారు. అలాగే వరి నార్లు డిసెంబరు 20వ తేదీ లోపల వేసుకోవాలని సూచించారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. డి. భద్రు, డా. డి.శ్రావణి , డా. బి. వెంకట రాజకుమార్ , పి.హరి ప్రసాద్‌బాబు, గీసుగొండ మండల వ్యవ సాయ అధికారి, రైతులు,ప్రకాష్,ప్రశాంత్, రవీందర్, రాము, . వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

దేవ రుప్పుల మండల విద్యా వనరుల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం బుధవారం ఈ సందర్భంగా ఎంఈవో జి. కళావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సి డబ్ల్యు ఎస్ ఎన్ లేదా చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ కొరకు ప్రభుత్వం నుండి సదరం క్యాంపులు, ఉపకరణాలు, ఫిజియోథెరపీ, అలవెన్సుసౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దాంతోపాటు ఛాలెంజ్ డ్ పిల్లలు, వ్యక్తుల పట్ల సమాజంలో అందరూ సానుకూలంగా, మద్దతుతో, సామాజిక బాధ్యతతో మెలగాలన్నారు. ఆదరంగా, స్నేహ పూర్వకంగా ప్రవర్తించాలని, అవసరమైన చోట తప్పక చేయూతన ందించాలన్నారు. చిన్నారి లిఖిత తల్లి శారద మాట్లాడుతూ మన పిల్లలకు అన్నీ



మనమై నడిపించాలని అన్నారు. సీనియర్ ఉపాధ్యా యులు జహంగీర్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్నప్పుడు పదిమందికి పైగా అంధ విద్యార్థులకు స్క్రైబ్ గా వారి పరీక్షలు రాసానని, వారిలో కొందరు ఉద్యోగాలు చేస్తున్నారని చెబుతూ కంటతడి పెట్టారు. ఈ విద్యార్థులకు తన వంతు ప్రేమగా ఇప్పటి నుండి ప్రతి సంవత్సరం ఎంఈఆర్సీకి రెండు వేల రూపాయలు ఇస్తానని తెలిపారు. ఉపాధ్యాయురాలు నిహారిక మాట్లాడుతూ మొదటి సారిగా ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నానని, పాఠశాలల్లో ఈ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. చిన్నారి రిత్విక తన పాటతో అందరినీ అలరించింది. చిన్నారులు కేక్ కట్ చేసి ఆనందించారు. ఈ సందర్భంగా ముప్పై మంది విద్యార్థులకు బహుమ తులందించడంతో పాటు ఇరవై మంది తల్లిదండ్రుల కు సన్మానాలు చేసారు. కార్య క్రమంలో ఐఇఆర్పి శ్రీలత, స్పెషల్ టీచర్ వెంకటేశ్, ఉపాధ్యాయులు క్రిష్ణ, అశోక్ యాదగిరి, సురేష్ బాబు, ఎంఈఆర్సీ సిబ్బంది నర్సింహులు, యాక స్వామి, మంజుల, రాంచందర్, ప్రవీణ్, సుజాత, దేవేంద్ర, సునిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవుని గుట్ట తండా గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకీగ్రీవంగా ఎన్నిక

- సర్పంచ్ గా కోర్ర రవి నాయక్ ఉపసర్పంచ్ గా గూగులోత్ లక్ష్మణ్.
- యువతకు ఎల్లవేళలా రుణపడి ఉంటా సర్పంచ్ రవి నాయక్.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.

కోటగిరి మండలంలోని రాంపూర్ సుద్దులం తండా దేవుని గుట్ట తండా అడ్కస్ పల్లి గ్రామ పంచాయతీల పాలకవర్గం ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయా క్లస్టర్ రిటర్నింగ్ అధికారులు తెలంగాణ పత్రిక ప్రతినిధితో తెలిపారు.ఈ సందర్భంగా దేవుని గుట్ట తాండ సర్పంచ్ కోర్ర రవినాయక్ మాట్లాడుతూ తాండా వాసులందరూ కలిసి నన్ను ఏకీగ్రీవంగా సర్పంచ్ పదవిని ఇచ్చినందుకు తండావాసులకు గ్రామ నాయక్ కారోబార్లకు మాజీ సర్పంచులకు గ్రామంలోని యువతకు, నిజామాబాద్ జిల్లా



సేవాలాల్ సేన అధ్యక్ష ఉపాధ్యక్షులకు కోటగిరి మండల సేవలల్ సేన అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. తండావాసుల మేలు ఏనాటికి మర్చిపోలేను అన్నారు. ముఖ్యంగా యువత నాకు అన్ని సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేసి ఏకీగ్రీవంగా సర్పంచ్ పదవి ఇచ్చినందుకు ప్రతేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. దేవునిగుట్ట తండాకు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలను తీసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి అండదండలతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక నిధులు తీసుకొచ్చి తాండాలోని వివిధ పనులకు మురికి కాలువలు సిమెంటు రోడ్లు వివిధ శాఖలకు సంబంధించిన పక్కా భవనాలను నిర్మాణం చేపడతానని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి కి పోచారం సురేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

## నర్సంపేట ప్రజలకు హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పిన తర్వాతే నర్సంపేటలో పర్యటించాలి

- బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణ విలేకరుల సమావేశంలో డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ పర్యటన డిసెంబర్ 5వ తేదీన ఉండటం చాలా సంతోషకరం కానీ అధికారం లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు పరుస్తామని నర్సంపేట నియోజక వర్గ ప్రజలచే ఓట్లు వేయించుకొని గత రెండు సంవత్సరాలుగా ఈ హామీలను అమలు పరచకుండా నర్సంపేట ప్రజలను గాలికి వదిలేసి ఈరోజు మళ్లీ ఎ మోసం చేయడానికి నర్సంపేట పర్యటన పెట్టుకు న్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొంతా తుఫాను ద్వారా అరుగాలం కష్టపడి పండించిన పంట అంతా నష్టపోయిన రైతులను పరామర్శిం



చకుండా వారికి పంట నష్టపరిహారం ఇవ్వకుండా కేవలం గ్రామపంచాయతీ ఎన్నికల కోసం మీరు పర్యటన చేయడం హాస్యస్పందం. మీరు హిందూ దేవుళ్ళు,హిందూ సమాజం మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనకకు తీసుకొని యావత్ హిందూ సమాజానికి క్షమాపణ తెలిపిన తర్వాత మా నర్సంపేట నియోజకవర్గ పర్యటన పెట్టుకోండి. ఇక్కడ ఉన్న శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మీరు సఖ్యతతో ఉండి మా నర్సంపేట నియోజక వర్గంను అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నాము హిందూ సమాజానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజానీకానికి మీరు రేపటి రోజున క్షమాపణ చెప్పి డిసెంబర్ 5వ రోజున మీ పర్యటన చేసుకోవాల్సింది గా కోరుచున్నాము. మీరు క్షమాపణ చెప్పని యెడల మీ పర్యటనను నర్సంపేట నియోజకవర్గ బిజెపి పార్టీ అడ్డుకుంటుంది అని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య,కుంభం కోమల్ రెడ్డి శీలం సత్యనారాయణ, మల్యాల సాంబమూర్తి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, కీసరి సాంబరాజు,బట్టు మదన్, వరంగల్ జిల్లా యువ మోర్చా నాయకులు అచ్చ దయాకర్, జూలూరు మనీష్ గౌడ్,ఎర్ర రాజు, నర్సంపేట పట్టణ, రూరల్ బిజెపి, యువ మోర్చా నాయకులు అందరూ పాల్గొన్నారు.

## వలస లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకూడదని తాసిల్దార్ కి టీబిఏఎస్ మండల కమిటీ వినతి

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3

ములుగు జిల్లా వెంకటాపురం మండల తాసిల్దార్ మేడ వేణుగోపాల్‌కి బుధవారం. తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం టీ బి ఏ ఎస్ మండల కమిటీ వినతి పత్రం సమర్పించారు. అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష్మణరావు మాట్లాడుతూ సతీష్ గాడు రాష్ట్రం నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం విజయపూర్ కాలనీ శ్రీరంగాపురం గత కొన్ని సంవత్సరాలుగా వలస వచ్చిన లంబాడాలు నివాస ఉంటున్నారు వారు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో బీసీ కులస్తులుగా



చలామనవుతున్నారు. ఇక్కడ లంబాడా లు ఎస్టీలమంటూ ఎస్టీ సర్టిఫికెట్లు అక్రమంగా పొందే ప్రయత్నం చేస్తున్నారు లంబాడాలు ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా ఎస్టీ సర్టిఫికెట్లను పొందే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి వారికి ఎస్టి కుల దృవీకరణ పత్రములను ఇవ్వడంచట్టరీత్యా నేరం కాబట్టి రెవెన్యూ అధికారులు వలస లంబాడాలకు ఎస్టీ సర్టిఫికెట్లను మంజూరు చేయకూడదని ఆయన అన్నారు గతంలో తాసిల్దారు అట్టి విషయంపై విచారణ జరిపి వీరు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి ఇక్కడికి వలస వచ్చారని అక్కడ బీసీ కులస్తులుగా కొనసాగుతున్నారని ఉన్నతాధికారులకు నివేదిం చారని ఆయన అన్నారు కాబట్టి అక్రమ లంబాడా లకు ఇచ్చిన ఎస్టీ సర్టిఫికెట్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ బృందం లో టి బి ఏ ఎస్ మండల కార్యదర్శి ఉండడం రామచంద్ర ప్రసాద్, పూనెం పవన్ కుమార్, బొగ్గం జగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్
- సీనియర్ డిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

నాచారంలో సుమారు రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించారు అన్నపూర్ణ కాలనీ, రోడ్ నెం CC రోడ్ (30 లక్షలు) ఇంద్రనగర్, 1వ ఎడమ వీధి CC రోడ్ (30 లక్షలు) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పక్క లేన్ CC రోడ్ (37 లక్షలు) స్నేహపురి కాలనీ పార్కు ఫెన్సింగ్ (20 లక్షలు) శ్రీనగర్ కాలనీ పార్కు ఫెన్సింగ్ పనులు(10లక్షలు) బాబానగర్ లోని రెడ్డి సమాధి వాటిక అభివృద్ధి పనులు (58.5 లక్షలు) ఈ కార్యక్రమం లో డీ ఈ బాలకృష్ణ ఏ ఈ వినీత్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెలిగిరిపేట్ కాంగ్రెస్ సర్పంచ్ స్థానం ఏకాగ్రీవం

సదాశివపేట డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మండలం మెలిగిరి పేట్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎండి షాబుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. బుధవారం ఉపసహరణ చివరి రోజు కావడంతో బరిలో ఉన్న ఇద్దరిలో ఒకరు నాగిరెడ్డి ఉపసంహరించు కోవడంతో షాబుద్దీన్ నామినేషన్ ఒకటే కావడంతో ఆయన ఏకగ్రీవ మయ్యారు. మెలిగిరి పేట్ గ్రామపంచాయతీ పరిధిలో 8వార్డులు ఉండగా, 8వార్డులకు ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి ఈ సందర్భంగా షాబుద్దీన్ మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిల సహకారంతో మెలిగిరిపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చెప్పారు. తాను ఏకగ్రీవంగా సర్పంచ్ అయ్యేందుకు సహకరించిన తోటి నాయకులకు, మెలిగిరి పేట్ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

కాప్రా డివిజన్ పరిధిలోని మెహెర్‌బాబా(బి)కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ యు హనుమంతు అధ్యక్షుడు (ప్రెసిడెంట్) జి. ప్రకాశ్ రెడ్డి ఉపాధ్యక్షుడు (వైస్ ప్రెసిడెంట్) ఆర్. నరసింహా రెడ్డి (జనరల్ సెక్రటరీ) జి. వంశీ కృష్ణ కార్యదర్శి / జాయింట్ సెక్రటరీ (జాయింట్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో యువత ముందడుగు గ్రామ అభివృద్ధికి కృషి

తల్లాడ, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3



తల్లాడ, మండలంలోని మంగా పురం గ్రామ సర్పంచ్‌గా గాదె .వెంకట నరసింహారావు బరిలో ఉండనున్నారు. గ్రామ అభివృద్ధి కి సమాజ సేవ చేయడానికి తనవంతు కృషి చేస్తున్నాను అన్నారు. గ్రామ ప్రజలు సహ కారాలతో ఓట్లు వేసి గెలిపిం చాలని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని ది.5-12-2025నా నామినేషన్ వేస్తున్నానని గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెలిపిం చాలని మాట్లాడారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన సర్వేయర్ శ్రీనివాస్ ట్రైనీ సర్వేయర్ గౌరీ శరత్ కుమార్ గౌడ్

- ఏసీబీ డీఎస్పీ సుదర్శన్



వెల్దుర్తి మండల ప్రతినిధి, డిసెంబర్,03 (తెలంగాణ పత్రిక):

ఓ రైతు నుంచి 20,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన అవినీతి రెవెన్యూ సర్వేయర్. స్థానికంగా ఓ రైతు తనకున్న ఒక ఎకరం 10 గుంటల భూమిని డిజిటల్ సర్వే కోసం మండల సర్వేయర్ శ్రీనివాస్ కు దరఖాస్తు పెట్టుకోగా 20,000 డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు స్థానిక రైతు నవంబర్ 26వ తేదీన తమ కార్యాలయానికి వచ్చి ఈ విషయమై ఫిర్యాదు చేశారని డీఎస్పీ సుదర్శన్ అన్నారు డబ్బుల డిమాండ్ పై తాము విచారణ జరిపామని నిజమని తేలడంతో బుధవారం ఫిర్యాదు చేసిన రైతు రూ 20,000 ఇచ్చేందుకు సర్వేయర్ కు ఫోన్ చేయ గా స్థానిక ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఫీల్ లో ఉన్న సర్వేయర్ శ్రీనివాస్ అక్కడికి రావాలని రైతును సూచించారు దీంతో డబ్బులను పక్కనే ఉన్న ట్రైని సర్వే గౌరీ శరత్ కుమార్ గౌడ్ కు ఇవ్వాలని తెలుపగా రైతు ట్రేని సర్వేయర్ కు డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నామని ఎసిబి డిఎస్పి తెలిపారు ఇద్దరినీ అదుపులోకి తీసుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విచారించామని డీఎస్పీ తెలిపారు ఇకముందు ఎవరైనా లంచం అడుగుతే తమకు ఫిర్యాదు చేయాలని ఏసీబీ డిఎస్పి సుదర్శన్ అన్నారు పట్టుబడ్డ ఇద్దరిని రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు

## సర్పంచ్ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది

- ఎన్నికల నియమావళిని అందరు పాటించాలి..
- గూడూర్ సీఐ జీడి సూర్య ప్రకాశ్

పెద్ద గూడూరు డిసెంబర్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ నియోజక వర్గ పరిధిలో మొదటి విడత సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియలో గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురు మండలాలలో నవంబర్ 29 తేదిన ముగియగా గూడూరు సర్కిల్ పరిధిలో, గూడూరు మండలంలో మొత్తం 41 గ్రామ పంచాయతీలకు 260మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ లు వేయగా, 354 వార్డులకు గాను, 1015 వార్డు నెంబర్ల నామినేషన్లు వేశారు. ఈ సందర్భంగా గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జీడి సూర్య ప్రకాశ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. గూడూరు సర్కిల్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని, ఎవరైన సరే ఎన్నికల నియమావళిని అనుసరిం చాలని, ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులను ఎవరైన ప్రలోభాలకు గురిచేసిన, నామినేషన్ల వెనుకకు తీసుకోవాలని భయపెట్టిన అట్టి వారి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు జరిగే ఆయా గ్రామీణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛ వాతావరణంలో ఓట్లు వేయడానికి, అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు సహకరించాలని కోరుతూ, గూడూరు సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలను జరిగే విధంగా అందరు సహకరించాలని తెలుపుతూ... మీ గ్రామాల్లో ఎవరైన ప్రలోభాలు, భయాందోళనలు, ఇబ్బందులకు గురిచేసిన, మీ మండలాల ఎస్ఐ లా సెల్ నెంబర్లకు తెలపాలని తెలుపుతూ, పోలీసులు మీకు ఎళ్ళవేళలా అందుబాటులో ఉంటారని, గూడూరు సీఐ జీడి సూర్య ప్రకాశ్ పేర్కొన్నారు.

## నిబంధనలు పాటించని వాహనాలు సీజ్



ఇల్లంతకుంట, డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని మోటార్ వాహన పరిశీలకురాలు రజనీ దేవి సూచించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పని సరి అని వెల్లడించారు. వ్యవసాయ ప్రయోజనాల కోసం ఉన్న ట్రాక్టర్లను రవాణాకు వినియోగించరాదని చెప్పారు.వాహనాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సముచిత నంబర్ ప్లేట్లు ఉండాలని సూచించారు.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని హెచ్చరించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయనున్నట్లు తెలిపారు. తనిఖీలలో 10 వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలుబాక గోదావరి నదిలో భారీ యంత్రాలతో యదేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్న రైజింగ్ కాంట్రాక్టర్

- మూటల మత్తులో మైనింగ్ శాఖ
- సోద్యం చేస్తున్న టీజీ ఎండిసి అధికారులు
- చూసి ఉన్నట్టు వ్యవ రిస్తున్న రెవెన్యూ అధికారులు

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆలుబాక ఇసుక క్వారీ కోసం ఇసుకలో ఏకంగా కిలోమీటర్ల కొద్ది రహదారులు నిర్మించి. భారీ అక్రమాలకు పాల్పడుతూ యదేచ్ఛగా ఇసుక దోపిడీ చేస్తున్న సదురు రైజింగ్ కాంట్రాక్టర్. చూసి చూడనట్టు మామూల మత్తులో మైనింగ్ శాఖ.



పట్టించుకోని రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 క్యూబిక్ ఇసుక తీయవలసి ఉండగా భారీ యంత్రాలతో యదేచ్ఛగా లోతట్టు ఇసుక తీసి భూగర్భ జలాలు దెబ్బతినేలా చేస్తున్న రేసింగ్ కాంట్రాక్టర్ అదేవిధంగా ఇసుక లారీలకు పార్కింగ్ స్థలం కేటాయించకుండా రోడ్డుపైనే నిలుపుదల చేసి ఒక్కొక్క లారీకి సీరియల్ చార్జి 200 రూపాయలు జెసిబి ఛార్జి 200రూపాయలు లోడింగ్ చార్జి 2500 రూపాయలు మొత్తం 2900 వందల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు. లోడింగ్ చార్జి ఫ్రీ గానే కదా లారీ డ్రైవర్లు కాంట్రాక్టర్ ని నిలదీయగా. డబ్బులు ఇస్తేనే లోడింగ్ జరుగుతుంది లేకపోతే పక్కకి పెట్టండి అంటూ బెదిరింపులకు పాల్పడు తున్నాడని. సదురు రేసింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు సంబంధిత అధికారులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి

- నివాళులర్పించిన ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్ చారి 16 వర్ధంతి సందర్భంగా బుధవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అష్టలక్ష్మి కమాన్ ఉప్పల్ రోడ్డు అల్కాపురి నుండి ఎల్. బి. నగర్ శ్రీకాంత్ చారి విగ్రహం వరకు చేపట్టిన పాదయాత్రకు అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమ కారులు తరలివచ్చారు అనంతరం శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టోల సురేందర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్, రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్ కుమార్ రావుదయానంద్ కొండా స్వామి జగన్ యాదవ్ జానకి రెడ్డి జ్యోతి రెడ్డి శ్యామల ఆదిలక్ష్మి వీర స్వామి శివ కుమార్ పుట్నాల కృష్ణ అశోక్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చినట్టు హామీని వెంటనే అమలు చేయాలని కోరారు.



## ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 3:

జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతల్, కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాల కాలంలో కులసంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కుత్బుల్లాపూర్ నియోజక



వర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్య సంఘ భవనాలను నిర్మించి అభివృద్ధి పరిచామని, చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు జూలూరి విజయ కుమార్ గుప్తా, గౌరవ సలహాదారులు ఇడుకుల్ల కృష్ణమూర్తి గుప్తా, నేటి జగన్నాథం గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజుగుప్తా , కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, అదనపు కోశాధికారి వదుగురి రాజు గుప్తా, ఉపాధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ గుప్తా, జూలూరి వీరేందర్ గుప్తా, గోపాలపు శ్రీనివాస్ గుప్తా, బెజగం రాజు గుప్తా, వొజ్జల సురేష్ బాబు గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, అదనపు కార్యదర్శి సత్య ప్రసాద్ గుప్తా, కార్యవర్గ సభ్యులు భద్రయ్య గుప్తా, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని
- జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంసిద్ధం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని కరీంనగర్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికలను స్వేచ్ఛా యుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,దాఖలైన నామినేషన్ల గురించి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు,



శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. రెండవ విడత నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కూడా తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. గుర్తించిన సమస్యాత్మక గ్రామపంచాయతీ ఏరియాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మొదటి, రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, మొదటి దశ నామినేషన్ల పరిశీలన కూడా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతా



వరణంలో నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలతో ముడిపడిన అంశాలపై వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ రాకేష్ , జెడ్పి సీఈవో జానకి రెడ్డి,నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి రంగంలో రాణించే విదంగా కృషి చేయాలి

నల్లబెల్లి డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలంలోనీ మండల విద్యా వనరుల కేంద్రం యందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల విద్యాశాఖ అధికారి ఎం అనురాధ అధ్యక్షతన వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు హాజర అయి ప్రత్యేక అవసరాల పిల్లలు అని అంటే వెనక ఉంటారు అని కాకుండా దే నిలోనైనా ముందు ఉండాలి ప్రతి రంగంలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు.బుధవారం రోజు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల ఆట పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనురాధ, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. రవీందర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ మంజుల, ఐఇఆర్ పీ ఎస్. సంధ్యారాణి, ఎమ్మార్పీ సిబ్బంది. ఎం రాజేశ్వరి, ఎస్ ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
గురువారం
డిసెంబర్ 4 2025
కరీంనగర్



# హుస్నాబాద్ అభివృద్ధికి నాంది సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ఘన స్వాగతం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ప్రజాప్రియ నేత, తెలంగాణ పథప్రదాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రాజన్నసిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగీతం శ్రీనివాస్ పై ఆప్యాయంగా చూస్తూ దగ్గరికి తీసుకొని మీ సిరిసిల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సాధించండి పార్టీని బలోపేతం చేయండి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించండి ఉచిత కరెంటు సన్న బియ్యం ఉచిత బస్సు ఇందిరమ్మ చీరలు లాంటి పథకాలను ప్రతి గడపగడపకు వివరించండి త్వరలోనే వస్తా అంటూ చిరునవ్వు నవ్వారు శ్రీనివాస్ మళ్ళీ కలుద్దాం అంటూ ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# తెలంగాణ సమాజం కోసం ప్రాణాల కు తెగించి పోరాడి చట్ట సభలకు వన్నె తెచ్చిన యోధులు

- భీం రెడ్డి నరసింహారెడ్డి, మద్ది కాయల ఓంకార్ గార్ల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి..
- అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. బాధ్యత తీసుకోవాలి..
- యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.విజ్ఞప్తి..

రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 03,(తెలంగాణ పత్రిక)

ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గం పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున వారికి పత్రిక ముఖంగా మేము విజ్ఞప్తి చేయుచున్నాం. ఈ మధ్య కాలంలో కొన్ని నిర్ణయాలు చర్యలు తెలంగాణ సమాజం లో చర్చకు దారి తీస్తున్న సందర్భంగా యంసిపిఐ(యు) పార్టీ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోసం అనేక సందర్భాల్లో ప్రయత్నం చేస్తుంది కానీ అపాయింట్మెంట్ దొరకటం లేదు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దృష్టి కి మా ప్రతిపాదనలు తీసుకుని వెలుస్తున్నాం. గత ముఖ్యమంత్రుల కన్న భిన్నంగా స్పందించి నిర్ణయాలు తీసుకొంటున్న తీరును ఈ సందర్భంగా యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ గుర్తించింది అందులో ప్రధానంగా ప్రముఖ కవులు కళాకారులు గద్దర్, అందెశ్రీ గార్లు మరణించినపుడు ముఖ్యమంత్రి స్పందన, అలాగే కవులు కళాకారుల ను గుర్తించి గౌరవించిన తీరు గమనించిన



యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి కి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, చట్ట సభల్లో ప్రజల ప్రయోజనాల రక్షణ, రాజకీయ నైతిక విలువలు రక్షణ, అవినీతి ఆశ్రిత పక్షపాత విధానం లేకుండా రాజకీయాలకు వన్నె తెచ్చిన అసెంబ్లీ టైగర్ గా ప్రజల చే నామకరణం చేయబడ్డ మద్ది కాయల ఓంకార్ నర్సంపేట వరంగల్ జిల్లా నుంచి 5 సార్లు అసెంబ్లీ కి ఎన్నికైన నీతి నిబద్ధత గల వారు నాటి నైజాం రాచరికపు పాలనకు వ్యతిరేకంగా బాల్యం , యవ్వనం కోల్పోయిన స్వంత ఇల్లు అంటూ లేకుండా జీవించిన రాజకీయ దురంధరుడు ఓంకార్ గారి చరిత్ర ను భవిష్యత్ తరాలకు అందించటానికి నర్సంపేటలో యంసిపిఐ(యు) పోరాడి భూకబ్జా దారల చెరనుంచి కాపాడిన భూమి లో నిర్మాణం అయిన మెడికల్ కాలేజీ కి, ఓంకార్ గారి అంత్యక్రియలు చేసిన నర్సంపేట వల్లబ్ నగర్ లో ఉన్న క్రీడా స్టేడియం నకు, మరియు నర్సంపేట - వరంగల్ రహదారికి ఓంకార్ గారి పేరు నామ కరణం చేయాలి, హన్మకొండ లో హయగ్రీవచారి నుంచి ప్రభుత్వ భూమిని కాపాడి నేడు కాళోజీ కళాక్షేత్రం పక్క 2 ఎకరాల భూమిని ఓంకార్ గారి విజ్ఞాన కేంద్రం నిర్మాణం కోసం, కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని , నర్సంపేట లో స్మృతి వనం నిర్మాణం కోసం 5ఎకరాల ప్రభుత్వ భూమిని కెటాయించాలని, మాజీ పార్లమెంటు సభ్యులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భీం రెడ్డి నరసింహారెడ్డి గారి పేరు ను యస్ ఆర్ యస్ పి 2 వ దశకు పెట్టాలని, సూర్యాపేట జిల్లా కు, మెడికల్ కాలేజీ కి కామ్రేడ్ భీం రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని ట్యాంక్ బండ్ పై బి యన్, ఓంకార్ గారి విగ్రహం లు పెట్టాలని, బి యన్ స్మృతి వనం నిర్మాణానికి ఐదు ఎకరాల భూమిని కెటాయించాలని ఇది రాజకీయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ చర్య సరికొత్త చరిత్రను తీసుకుని వచ్చిన వారు అవుతారు అని ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నర్సంపేట పర్యటనలో ఖచ్చితంగా ప్రకటించాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేయుచున్నది..

# రోడ్డు మరమ్మతుల పనులు చేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు

సదాశివపేట,డిసెంబర్ 3, (తెలంగాణ పత్రిక )

నిజాంపూర్, మాచిరెడ్డిపల్లి, పొట్టి పల్లి, కొల్కూరు, వెల్టూర్ వంటి ఐదు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు బుధవారం నాడు ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. నిత్యం రద్దీగా ఉండే ఈ గ్రామీణ రహదారి ప్రతి రోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవల కోసం వందలాది మంది వినియోగి ంచడం వల్లపరిస్థితి మరింత క్లిష్టంగా మారిం దని గ్రామస్తులు తెలిపారు రహదారిలో సుమారు ఒక కిలోమీటరు మేర పూర్తిగా పాడైపోయిందని, గుంతలు, మురుగు నీరు, దుమ్ము కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సంబంధిత శాఖలకు పలు సార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోనందుకు వారు ఆవేదన





వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా గుర్తించదగ్గ విషయం ఏమిటంటేపాడైన రహదారి పక్కనే ఉన్న శుభ గృహ వెంచర్ ప్రతినిధులు గ్రామస్తుల అభ్యర్థన మేరకు తమ స్వంత ఖర్చులతో రహదారి పునర్నిర్మాణానికి ముందుకు వచ్చారు. గ్రామాల కోరికను గౌరవిస్తూ రోడ్డు పనులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారని గ్రామస్తులు వెల్లడించారు. జనసేవలో భాగంగా వెంచర్ బాధ్యత తీసు కోవడం గ్రామాల్లో ప్రశంస నీయ సంఘటనగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఐదు గ్రామాల ప్రజల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని శుభ గృహ వెంచర్ ముందుకు రావడం అభినందనీయం. ప్రభుత్వం కూడా వెంటనే శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మార్వో సమస్యను పై అధికారులకు తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

# చిలుకానగర్ డివిజన్లో అన్ని ఉద్యానవనాలకు మహర్దశ

- బాలాజీ ఎంక్లేవ్ ఉద్యానవనంలో కొబ్బరికాయ కొట్టి బోరు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్‌లో బాలాజీ ఎంక్లే ఉద్యాన వనంలో బాలాజీ ఎంక్లేవ్ రాఘవేంద్ర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నూతన వాటర్ బోరు పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ మోనా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఇనాగ్రేషన్ చేసుకున్న పార్కు పనులలో భాగంగా వాటర్ బోర్ పనులను బుధవారం ప్రారంభించ మని వీలైనంత త్వరలో కాంట్రాక్టర్ తో పార్కులో అన్ని వసతులు పూర్తి చేయిస్తానని ప్రజలకు అందుబాటు అయ్యే విధంగా చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, రమణ గుప్తా, శంకర్



రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి, రాఘవేంద్ర నగర్ బి 2 అధ్యక్షులు ప్రొఫెసర్ రాములు, అడ్వకేట్ శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి ,కోకొండ జగన్, శ్యామ్, ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బాలు మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయాలను కొనసాగిద్దాం - రవీందర్ యాదవ్

- రాష్ట్ర చరిత్రలో శ్రీకాంతా చారి త్యాగం చిరకాలం
- వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని కార్యాలయంలో రవీందర్ యాదవ్ నివాళులు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి , డిసెంబర్ 03, (తెలంగాణ పత్రిక)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలను కొనసాగిం చాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలనీ శేరిలింగంపల్లి యువ నేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు.తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన కీలక ఘట్టాల్లో కాసోజు శ్రీకాంతాచారి ఆత్మార్పణం ఒకటి అని కొనియాడారు. తెలంగాణ అమర వీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి.. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంకు ఊపిరి పోసి తన ఊపిరిని తీసుకున్న గొప్ప వ్యక్తి శ్రీకాంతా చారి అని చెప్పారు. తెలంగాణలో నాడు సీఎంగా కెసిఆర్ అమరవీరుల త్యాగాన్ని గుర్తించి సెక్రటేరియేట్ ఎదురుగా అమరుల స్మృతి కేంద్రాన్ని నిర్మించారని గుర్తు చేసారు. తెలంగాణ కోసం నిరంతరం కష్టపడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని రవీందర్ యాదవ్ తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్‌తో పాటు బిఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గంగారాం సంగారెడ్డి ముద్దంగుల మల్లేష్ యూవజన నాయకులు గణేష్ రెడ్డి సామజికవేత్తలు నరాల మహేష్‌రెడ్డి వేంకటేశ్వర్ రావు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు..

# అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీలోకి వలసలు

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీలోకి వలసలుగా చేరుతున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారంసీత్య తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో చేరగా ఆమె కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన కార్యకర్తలు మాట్లాడు తూ గ్రామంలో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, యువత కోసం అవకాశాల కల్పనలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కృషి తమను ఆకట్టు కుందన్నారు. అందుకే బిఆర్ఎస్‌ను విడిచి కాంగ్రెస్ లో చేరుతున్నట్టు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ సీత్య తండా నుంచి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తామని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం పెంచుకోవడం ఇదే నిదర్శనం అని అన్నారు. సీత్య తండాలో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, నాయకులు నాగరాజు, యాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



సంగారెడ్డి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ టీఎన్జీవో ఆధ్వర్యంలో టీజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డికి బుధవారం వినతిపత్రం సమర్పించారు.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేలా కృషి చేస్తానని నిమ్మర రెడ్డి హామీ ఇచ్చారు. అందరి ఉద్యోగులతో సమానం నాలుగో తరగతి ఉద్యోగుల గూడా సర్వాకులు ఉంటాయని వారి సమస్యలు కూడా పరిష్కరించాలని ఆమె తెలియ జేశారు. ఇలాంటి అప్పుడు ఉద్యోగులందరూ ఏక దాటిపోయి ఉండి పని చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జావిదల్లి, కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## నకిలీ పత్తి కాటాల ముఠా ఆర్గనైజర్ అరెస్ట్...




తల్లాడ, (తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 3

సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు పత్తి కొనుగోలు కాటాలలో నకిలీ ఫోర్జరీ చేసిన చిప్ లను పెట్టి రైతులను మోసం చేస్తున్న అటువంటి కాటాలను తయారు చేస్తున్న ఆర్గనైజర్ అయిన హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్ మరియు జంపాల కోటేశ్వరరావు లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించనైనది రాష్ట్రస్థాయిలో అనేకమందికి నకిలీ కటాలను సరఫరా చేస్తున్న వ్యక్తులను తల్లాడ పోలీస్ వారు అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుండి 5 మదర్ బోర్డులు(పి. సి. బి) 4 చిప్ లు రెండు కాంటాలు ఇతర ఎక్విప్మెంట్ను సీజ్ చేయడం జరిగింది. దీనిద్వారా కొత్తగా ఫోర్జరీ చేయబడ్డ నకిలీ కాటా లు మార్కెట్లోకి రావడానికి అవకాశం లేకుండా కట్టడి చేయడం జరిగింది.

## వల్బాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకిగ్రీవంగా ఎన్నిక.

– సర్పంచ్‌గా రొట్టె పుష్పావతి విట్టల్ పటేల్.



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.

కోటగిరి మండలంలోని వల్బాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలంగాణ పత్రిక ప్రతినిధితో తెలిపారు.సర్పంచిగా రొట్టె పుష్పవతి విట్టల్ పటేల్ ను సర్పంచ్‌గా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు గా మేకల అశోక్ హంగార్గ అనిత సాయి చరణ్ నాగమణి సాయిలు వినీత్ కుమార్ హన్మాండ్లు లక్ష్మి లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రొట్టె పుష్పావతి విట్టల్ పటేల్ మాట్లాడుతూ వల్బాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా వార్డు మెంబర్లకు ఏకీగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులందరికీ ఓటర్లకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు గ్రామ ప్రజలకు అందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని అన్నారు. ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని గ్రామ ప్రజలకు ఓటర్లకు ఆమె కోరారు.

## సకాలములో గుండె ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అందజేత

– రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి, డిసెంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గుండె ఆపరేషన్ నిమిత్తమై హైదరాబాదు లోని ప్రైవేటు వైద్యశాలలో షేక్ మజార్‌ఉద్దీన్ (70) వృద్ధునికి అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రక్తదాత చంద్రశేఖర్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ కామారెడ్డిజిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది సకాలంలో రక్తం అందక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారి ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు, సకాలంలో రక్తం అందనట్లయితే ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని అన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనముగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు





సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 03

హుజుర్ నగర్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ పి క్యాంపు భవిత కేంద్రం నందు సమగ్ర శిక్షా అభియాన్ – విద్యాశాఖ ,సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో " ప్రపంచ దివ్యాన్గుల దినోత్సవము" ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంకు మండల విద్యాధికారి సైదా అధ్యక్షత వహించడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాన్గుల చిన్నారులలో వైకల్యం అనేది వారి శరీరానికే గాని వారి మనసుకు కాదని వారి నైపుణ్యానికి అనుగుణంగా తర్ఫీదు నివ్వడానికే భవిత కేంద్రాలు ఉన్నవని వీటిని తల్లిదండ్రులు సక్రమంగా ఉపయోగించుకోవాలని మరియు సమగ్ర శిక్షా వారు ఉచిత ఉపకరణాలు,ఉచిత ఆపరేషన్స్ మరియు అలోవెన్సెస్ తదితరములు అన్ని ఇవ్వడం జరుగుతుందని, ఫీజియోథెరపి సేవలు గూడా ఇవ్వడం జరుగునని కాబట్టి భవిత కేంద్రం నందలి ఐఈఆర్పి సేవలను వినియోగించుకోవాలని కోరనైనది.అటు పిమ్మట షేక్ సైదులు సార్(తనూజ స్కూల్) బాబు మనీజ్ పుట్టిన రోజు సందర్భంగా మరియు రాజారత్నం గారు (నవరాజ్ ఆటో మొబైల్స్ వారు సంయుక్తంగా చిన్నారులకు ఇచ్చిన 30 ఇవ్వడం ఆ దుప్పట్లను వారు ఈ కార్యక్రమం నందు చిన్నారులకు ఇవ్వనైనది. తదనంతరం ఆటలలో పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారికి బహుమతులను,షీల్డ్ లను అందించడం జరిగింది,ర్యాలీ నిర్వహించడం జరిగెను.అలాగే నందిపాటి సైదులు (స్కూల్ అసిస్టెంట్ మఠంపల్లి )వారి బాబు తేజా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిన్నారులకు 30 స్వీట్ బ్రెడ్స్, చిక్కుల గోవింద్ సార్ (రెడ్డి బజార్ వీధి వాస్తవ్యులు) పిల్లలకు అరటిపండ్లు అందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ (బి) ఇంచార్జి హెచ్ ఎం మహబూబ్ జానీ, పిఎస్‌హెచ్ ఎం సుహాసిని మేడం, ఫీజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా, స్పెషల్ ఎడ్యుకేటర్స్ వనజ మేడం, శ్రీనివాస్, ఉపేందర్, మరియు భవిత కేంద్రము నిర్వాహకులు ఐ ఈ ఆర్ పి పెండెం శ్రీనివాస్, ఐ ఈ ఆర్ పి గోవింద్, సి ఆర్ పి లు సైదులు, బ్రహ్మం, కేర్ గివ్ వాలంటీర్ నాగమణి మరియు హుజుర్‌నగర్ మండలం నందలి దివ్యాంగ చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంచాయితీ పోరు.. పల్లెల్లో జోరు..! గ్రామాలలో వేడెక్కిన రాజకీయం

– ఓటర్లను ఆకర్షించేందుకు దవతులు

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 3:(తెలంగాణ పత్రిక):-



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలల్లో పల్లెల్లో ఇప్పుడిప్పుడే రాజకీయాలు వేడెక్కుతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావడంతో వలస వెళ్లిన వారికి అభ్యర్థులు ఫోన్లు చేస్తూ గ్రామానికి వచ్చి ఓటు వేయాలని వేడుకుంటున్నారు. అందుకు అవసరమైన రవాణా ఖర్చులు కూడా పంపుతున్నారు. దీంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొన్నది. బీసీలు, జనరల్‌కు కేటాయించిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉన్నది. ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అని ఎదురు చూస్తున్న ఆశావహులకు ప్రభుత్వం ఆకస్మాత్తుగా ఎన్నికలకు వెళ్లడంతొ మొదటి విడతలో పోటీ చేసే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలంటే సర్పంచ్ అభ్యర్థికి కనీసం 10నుంచి 25లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుండగా, వార్డు సభ్యులకు పోటీచేసే అభ్యర్థులకు లక్ష రూపాయల వరకైనా ఖర్చు కానున్నాయి. ఎన్నికల సమయం ఎక్కువ లేనందున డబ్బుల కోసం అభ్యర్థులు అప్పులు చేస్తూ మరియు భూములు, బంగారాలు, తాకట్టు కార్యాలయలను ఆశ్రయిస్తూ డబ్బులు తెచ్చి వచ్చిన డబ్బులతో ఖర్చులకు వెనకడుగు వేయడం లేదు. దీంతో గ్రామాల్లో రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కాయి. కొన్ని గ్రామాలలో ప్రధాన పార్టీల నాయకులు ఆయా వర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు దావతులను మొదలుపెట్టాగా. మరి కొన్ని గ్రామాల్లో ఎవరిని గెలిపిస్తే బాగుంటుందనే చర్చ ప్రజల్లో మొదలైంది. ఇంకొన్ని గ్రామాల్లో అభ్యర్థులు గల్లి గల్లికి తిరుగుతూ ఈసారి తమకే మద్దతు ఇచ్చి గెలిపించాలని గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనులు చేస్తానంటూ వాగ్దానాలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా మండలల్లో గ్రామాలలో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండనుంది. దీంతో ఆయా పార్టీకి చెందిన వారు ఇద్దరికీ పైగా నామినేషన్లు వేయగా, వారిని బుజ్జగించేందుకు నాయకులు రంగంలోకి దిగుతూ ఓటర్లను తమ వైపునకు తిప్పుకొని ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తపనతో తహతహలాడుతున్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ లో చెస్ క్లబ్ ప్రారంభం

కామారెడ్డి ,డిసెంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో ప్రవాస భారతీయుల చెస్ నెట్వర్క్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సుధీర్ కోదేటి, చెస్ క్లబ్ చైర్మన్ సంజయ్ గజాల సహకారంతో సౌత్ క్యాంపస్ లో చెస్ క్లబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా 10 చెస్ బోర్డులను, చెస్ ఆడేందుకు కరదీపికలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెస్ నెట్వర్క్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చెస్ అనేది భారతీయులు ప్రపంచానికి అందించిన గొప్ప కానుకాని దీనిని నేటితరం విద్యార్థులకు అందించాలన్నదే తమ ఉద్దేశమని, విద్యార్థులు మొబైల్ ఫోన్లకి, సోషల్ మీడియాకు అంకితమవుతున్నారని, అందుకోసం మేధో శక్తి పెరగడానికి, జీవితంలోని ఎత్తుపల్లాలను అంచనా వేయడానికి చెస్ ఎంతోగాను ఉపయోగ పడుతుందన్నారు. తమ ముఖ్య ఉద్దేశం చలో దోస్త్ – చెస్ ఆడుదాం. చెస్ నేర్చుకొని పదిమందికి నేర్పుదాం అనే సంకల్పం విద్యార్థులు తీసుకోవాలన్నారు. విద్యార్థుల శిక్షణ కోసం కాకతీయ సాండ్ బాక్స్ సహకారంతో విద్యార్థులను మరింత శిక్షణను అందిస్తామన్నారు. రానున్న రోజులలో చెస్ బోర్డుల పంపిణీ అన్ని ప్రభుత్వ పాఠశాలకు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు, ఆటలలో ప్రావీణ్యం పొందినట్లయితే జీవితంలో ఉన్నత స్థానం సంపాది స్తారని, మానసికంగా సమస్యలకు పరిష్కారం దొరుకు తుందన్నారు. క్యాంపస్ లో చెస్ పోటీలు నిర్వహించి విద్యార్థులను జాతీయస్థాయిలోకి తీసుకు వెళ్తామన్నారు. స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ బి అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయంలో గేమ్స్ కు తగిన ప్రాధాన్య తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ చెస్ క్లబ్ కోఆర్డినేటర్స్ డాక్టర్ టీ ప్రతిజ్ఞ, డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా, ఫిజిక్స్ హెచ్ వో డి డాక్టర్ మోహన్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిత , హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత, ఏపీఆర్ఓ డాక్టర్ సరిత, డా.శ్రీకాంత్, డా నిరంజన్ డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా.పోతన్న, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అందోల్ లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు



సంగారెడ్డి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలో అందోల్ మండల పరిధిలోని డాకూర్ వట్టిపల్లి ప్రధాన రహదారిపై హైవే వద్ద బుధవారం నాడు ఆందోళన తహసిల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి వాహనాల తనిఖీలు చేపట్టారు. తెలంగాణలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా వాహనాల్లో మద్యం మరియు డబ్బులను సరఫరా చేయకుండా కానిస్టేబుల్ రాకేష్ కుమార్ సహకారంతో వాహనాలను తనిఖీ చేసినట్లు ఎమ్మార్వో ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎవరు కూడా డబ్బు గాని మద్యం గాని వచ్చినట్లయితే వారికి కఠిన శిక్షలు ఉంటాయని ఎవరికైనా తెలిసి ఉంటే ఎన్నికల డేస్ కు నెంబర్ కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 3

ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాల సందర్భంగా ప్రజా గెలుపుకి 2సంవత్సరాలు పూర్తి ఎమ్మెల్యేగా ఎన్నికై నేటితో 2సంవత్సరాలు పూర్తయింది .నా జీవితంలో ఈరోజు మరిచిపోలేని ఒక జ్ఞాపకం.. నా ప్రతి అడుగులోను నాతో పాటు నడిచి నా వెన్నంటే ఉన్నవారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన బండారి లక్ష్మారెడ్డి
ఉప్పల్ ఎమ్మెల్యే.

తెలంగాణ పత్రిక
గురువారం
డిసెంబర్ 4 2025
కరీంనగర్


## రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారులు దాతృత్వ సేవలోను ముందున్నామని అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి చెప్పారు

రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 03, తెలంగాణ పత్రిక

రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యురాలు మరియు టీజీవోస్ కేంద్ర సంఘం మహిళా విభాగం కోశాధికారి శ్రీమతి శాంతిశ్రీ, మరియు ఆమె స్నేహితులు కలిసి రంగారెడ్డి జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్ష కార్యదర్శి డాక్టర్ కె. రామారావు, శ్రీనేష్ కుమార్ నోరి వారి ద్వారా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసవించిన నిరుపేద తల్లులకు , న్యూట్రిషన్ కిట్లను, పంపిణి చేయిటకు విరాళంగా ఇచ్చారు. ఈ న్యూట్రిషన్ కిట్ లో ఈ క్రింది వస్తువులు ఉన్నాయి: (1) 50 శానిటరీ ప్యాడ్‌లు (2) ఫీడింగ్ నైటీ (3) లోదుస్తులు (4) బ్రష్ (5) చిక్కీ(6) బిస్కెట్లు (7) డైపర్లు డిసెంబర్, 3వ తేదీ ఉదయం 11:00 గంటలకు “ఏరియా హాస్పిటల్, కొండాపూర్” లో తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం, రంగారెడ్డి జిల్లా సభ్యులు మరియు టీజీవోల



కేంద్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రసవించిన నిరుపేద తల్లులకు ఈ కిట్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్, కొండాపూర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, హెల్త్ సర్వీసెస్ డాక్టర్ అనురాగిణి, సూపరింటెండెంట్ డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్ఎంఓ, డాక్టర్ అనూష మరియు ఇతర సిబ్బంది సహకారం తో ఈరోజు ఈ కార్యమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి దీపారెడ్డి సెక్రటరీ శ్రీమతి సుజాత, శ్రీమతి శాంతిశ్రీ ట్రెజరర్ అతిదులుగా పాల్గొని మాట్లాడు తూ ఇలాంటి సేవా కార్యమాలు చేయడం నిరు పేదలకు చాలా ఉపయోగం అని అన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని మరియు రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘంను ఆదర్శం గా తీసుకోవాలని, సంఘం సభ్యులను మరియు మరీ ముఖ్యంగా ఈ కిట్స్‌ను డొనేట్ చేసిన శ్రీమతి శాంతిశ్రీని అభినందించారు. ఈ కార్యక్రమం లో సిడిపిఓ శ్రీమతి రోజా, శ్రీమతి కవిత, శ్రీమతి తిరుమల,శ్రీమతి మాధురి,జ్యోతి తదితరులు పాల్గొని ఈ కిట్స్ ను పంచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. మీ, డాక్టర్ రామరావు, ప్రెసిడెంట్ శ్రీనేష్ కుమార్ నోరి, సెక్రటరీ తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం, రంగారెడ్డి జిల్లా.

## దివ్యాంగుల ఆత్మ గౌరవంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

– కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,డిసెంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవమును పురస్కరించుకుని కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, పిల్లలు, వికలాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా సివిల్ జడ్జ్ నాగరాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అంతర్జాతీయదివ్యాంగుల దినోత్సవం సందర్భం గా శుభాకంక్షలు తెలుపుతూ జిల్లాలో దివ్యాంగుల కొరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం డిసెంబర్ 3న ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు .దివ్యాంగుల హక్కులు, గౌరవం, సమానత్వం సామాజిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలైన నెలసరి పింఛన్లు, సహాయక పరికరాలు,



కృత్రిమ అవయవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, స్వయం ఉపాధి రుణాలు,ప్రత్యేక విద్యా సదు పాయాలు వంటి కార్యక్రమాలు ద్వారా లబ్దిపొందు తున్నారన్నారు. దివ్యాంగులు ప్రతిభ, కష్టపడి పని చేయగల శక్తి, సంకల్పబలం ద్వారా సమాజంలో అనేక రంగాలలో రాణిస్తున్నారని ఆయన అభినందిం చారు. జిల్లాలో ఈ సంవత్సరం లో వికలాంగులకు 68 స్కూటీ లు, లాప్ టాప్స్- 8 స్మార్ట్ ఫోన్స్-3 బ్యాటరి ట్రై సైకల్-12 మిని ట్రేడింగ్ ఆటో-2 హైబ్రిడ్ వీల్ చైర్-2 మొదలగు వాటి ప్రతిపాదనకు డైరెక్టర్ పంపడం జరిగిందని వికలాంగులకు ఆర్ధిక పునరావాసం కొరకు 28 మందికి లోన్స్ మంజూరు చేయడం జరిగింది.అదే విధంగా వికలాంగులను పెళ్లి చేసుకున్న వారికి ఆవార్డు కింద 15 మందికి 15 లక్షలు మంజురు, ప్రజావాణికి వచ్చే వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తునట్లు వారికి ప్రత్యేక క్యూ లేకుండా డైరెక్ట్ గా పిర్యాదులు తీసుకుంటారని తెలియజేసారు. అదే విధంగా యు డి ఐ డి కార్డుల పంపిణి లో కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని గుర్తు చేసారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం లో భాగంగా వికలాంగులకు ఆటల పోటీలలో గెలు పొందిన విజేతలకు కలెక్టర్ చేతులమీదుగా బహు మతులను ప్రాధానం చేసారు. అదే విధంగా డ్వాక్రా గ్రూపు ద్వారా ఆర్థిక సహాయం పొంది లోన్ ను త్వరితగతిన పూర్తి చేసిన గ్రూప్ సభ్యులకు సన్మానించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో, స్వయం ఆధారితంగా జీవించే సమాజ నిర్మాణమే మన లక్ష్యమన్నారు. అందరి సహకారంతో దివ్యాంగుల అభ్యున్నతి కోసం మరింత కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమాధికారి ప్రమీల జిల్లా గ్రామీణభివృది ఆధికారి సురేందర్ , అధికారులు వికలాంగుల సంఘాల నాయకులూ సయిాలు, పోచవ్వ హరిసింగ్, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలోని భవితా కేంద్రంలో, పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా భవిత కేంద్రంతో పాటు, స్థానిక పాఠశాలల్లోని దివ్యాంగ విద్యార్థులను ఈ కార్యక్రమం లో పాల్గొనేలాచేసి, ప్రపంచ దివ్యాంగుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పిల్లలకు పలు కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గూడూరు తాసిల్దార్ నిమ్మతోట నాగ భవాని, ఎంపీడీవో అడ్లకట్ల సత్యనారాయణ, ఎంఈఓ జింజిరాల రవి కుమార్, స్పెషల్ టీచర్ మమత, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సుజాత, పగడయ్య, ఎమ్మార్సీ సిబ్బంది సుధాకర్, సంపత్, ఉమేష్ అలాగే పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తాసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో అడ్లకట్ల సత్యనారాయణ మాట్లాడుతూ, దివ్యాంగులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని, దివ్యాంగ పిల్లలను కూడా మామూలు వ్యక్తులాగానే గౌరవించాలని, వైకల్యం అనేది ఒక శాపం కాదని, అది ఒక



అవకాశంగా భావించాలని పేర్కొన్నారు. తహసిల్దారు నిమ్మతోట నాగ భవాని పిల్లలను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేయించి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. పిల్లలందరికీ బహుమతులు అందజేశారు.

## ఏకగ్రీవంగా ప్రజల సమక్షంలో ఎన్నుకున్న సర్పంచ్ వేములపల్లి రాధిక. పెంటకుర్దు

తెలంగాణ పత్రిక. బోధన్. నవంబర్. 3

బోధన్ మండలంలోని పెంటాఖుర్ద్ గ్రామంలో సోమవారం నిర్వహించిన నమనేషస్- విడ్రా సంప్రదాయ కార్యక్రమం ఘనంగా, ప్రశాంతంగా ముగిసింది. గ్రామ పెద్దలు, యువత మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ దేవస్థాన పరిసరాల్లో జరిగిన ఈ ఉత్సవంలో సంప్రదాయ పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామూహిక భోజనం, మరియు గ్రామ శ్రేయస్సు కోరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమం నిర్వహణలో



యువకుల సంఘం, మహిళా సంఘం కీలకపాత్ర పోషించాయి. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, “ప్రతి సంవత్సరం చేసే ఈ నమనేషస్–విడ్రా ఉత్సవం మా గ్రామ ఐక్యతకు ప్రతీక. అన్ని వర్గాల ప్రజలు కలిసి వేములపల్లి రాధికాని గెలిపించుకోవడం ఎంతో ఆనందకరం,”అని తెలిపారు. పోలీసులు, స్థానిక వాలంటీర్ల సహకారంతో కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా శాంతియుతంగా సాగింది. గ్రామ పెద్దలు ఈ సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించే దిశగా గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

## ఘనంగా జాతీయ దివ్యాంగుల దినోత్సవం.

అనంతగిరి : డిసెంబర్ 03(తెలంగాణ పత్రిక)



జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత సెంటర్ వారు విద్యార్థులకు బుధవారం అనంతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో ఆటల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి సర్వ శిక్ష అభియాన్ పథకంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామిలు కావటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బహుమతులు విద్యార్థులకు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు, ఐఆర్పిఓ ఓంకారం మరియు ఉపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాండన్ శ్రీనివాస్ అనంతగిరి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు సిఆర్పిలు వెంకటరమణ హైమావతి మరియు మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయ సిబ్బంది అనురాధ ,మాధవి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి సమక్షంలో కామారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ చేరిక



దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ చింత సోమయ్య బి.ఆర్.ఎస్ పార్టీని వీడి బుధవారం పిసిసి ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె సోమయ్యకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన చింత బిక్షమయ్య, చింత సాయి మరి కొంత మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడారు. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన వారికి సమచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారనీ, గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన మార్గం అనే నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ వైపు వస్తున్నారన్నన్నారు.కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేతికి అందిన కొడుకు అస్తమించడం ఎంతో బాధాకరం ఏపీఎం



ఓదెల డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

చేతికి అందిన కొడుకు తల్లిదండ్రులకు చేయూతనిస్తాడని అనుకున్న కొడుకు తను నమ్మిన తంతా ప్రేమ అనుకోని మోసపోయి అస్తమిం చడం బాధాకరం ఇలాంటి బాధలు భరించడం కన్న తల్లిదండ్రులకు నరకయాతనంగా ఉంటుంది ఏపీఎం సంపత్ ఓదెల మండల వార్త విలేఖరి శరుకు శంకర్. కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల తను నమ్మిన తంతా ప్రేమే అనుకోని మోసపోయి మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలుసుకున్న ఐకెపి ఎపిఎం మరియు సీసీలు అకౌంటెంట్ సిస్టమ్ ఆపరేటర్స్ వార్తా విలేఖరి చెరుకు శంకరయ్య ను పరామర్శించి కుటుంబానికి ధైర్యం కల్పించారు ఈ సందర్భంగా మృతిచెందిన చెరుకు గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నీవల్ల అర్పించారు ఇలాంటి సంఘటన దురదృష్టకరమని ఇలాంటి పరిస్థితి ఏ కన్న తల్లితండ్రులకు రాకూడదని ఆవేదన వ్యక్తం చేశారు నమ్మిన తంతా నిజమని మోసపోయి మనస్థాపానికి గురై కన్న తండ్రి గుండె కోత తల్లి కడుపుకోత మిగిలించిన ఇలాంటి సంఘటనలు ఎంతో బాధ బాధాకరమని కన్న తల్లిదండ్రులు తమ బిడ్డలపై ఇప్పటికైనా ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తనలు గమనించుకుంటూ తమ పిల్లలను కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం సంపత్ సీసీలు మారెల్లి శ్రీనివాస్ మల్లయ్య విజయ. హరికృష్ణ అకౌంటెంట్ భవాని తోపాటు అటెండర్ రాము పాల్గొన్నారు.

## ఎర్రగుంట భవిత కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజక వర్గం అన్నపురెడ్డి పల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భవిత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డా. ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. మేనరికం పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా కొన్ని అవయవ లోపాలు కలుగుతాయని తెలియజేశారు. దివ్యాంగులు అనేక విషయాలలో అద్భుత ప్రతిభ కలిగి ఉంటారని మండల విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ దివ్యాంగులైన స్టీఫెన్ హాకింగ్స్, నికి విచుస్కి, సీతా రామచంద్రన్ లాంటి వారు ఆయా రంగాలలో రాణించారని గుర్తు చేశారు. రెండు రోజులుగా నిర్వహించిన దివ్యంగా క్రీడల్లో పాల్గొని విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు విద్యాశాఖ అందించిన ప్రత్యేక అభ్యసన కోట్లను కూడా ఈ సందర్భంగా అందజే శారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డా. కే. కుమారి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వసుంధర, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లకవతు జయరాం, ప్రత్యేక అవసరతలు గల పిల్లల ప్రత్యేక రిసోర్స్ పర్సన్ శ్రావణ్, సి.ఆర్.పి.కె. శిరీష, ఉపాధ్యా యులు, దివ్యంగా పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను వేటాడడానికి తయారు చేసిన నాటు బాంబును కొరికి కుక్క మృతి

- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు
- ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 3 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని, రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినే పదార్థంలా భావించి అడవి జంతువులను వేటాడటానికి తయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని ఎస్పీ వివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీ నిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.

## అప్పాజీపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్



మెదక్, డిసెంబర్ 3: తెలంగాణ పత్రిక కొల్చారం

అప్పాజీపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి లో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకులు ధనరాజ్, తిమ్మక్కపల్లి గోపాల్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో (50) మంది కార్యకర్తలు ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయ మన్నారు.

## కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పెద్దరావుల జంగయ్య పదునేట్టంపడి మహాపడి పూజ



ఇబ్రహీంపట్నం నవంబర్ 03(తెలంగాణ పత్రిక ):

కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పదునేట్టంపడి మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలం,నాగన్‌పల్లి గ్రామం కాలభైరవ దేవాలయం ఆవరణలో పెద్దరావుల జంగయ్య 18వ మెట్ మహాపడి పూజ కార్యక్రమాని వేణుగోపాల్ రెడ్డి,ముదిగొండ అజయ్, ఈదులకంటి గోపాల కృష్ణ గౌడ్, ఎల్లంకి మల్లేష్, రాజారాం, కిషన్ గురు స్వాముల ఆధ్వర్యంలో వారి కరకమలములచే కన్నుల పండుగగా అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గురుస్వాములు వారి శిష్య బృందలు అధికసంఖ్యలో హాజరై..అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాని విజయవంతం చేశారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్య మంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ కు చెందిన సుశీల్ కుమార్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే జిఎంఆర్ బుధవారం పటాన్చెరు లోని తన కార్యాలయంలో సుశీల శర్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మూడో విడత నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి ,డిసెంబర్ 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మూడవ విడత నామినేషన్ ల స్వీకరణ సందర్భంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కన్కల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ తాడ్వాయి మండలంలోని కన్కల్ గ్రామ పంచాయతీ లో నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం సందర్శిం చారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనల కనుగుణంగా చేపట్టాలని,సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయని అడిగి తెలుసుకొని, రెండవ విడత నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) , విత్ డ్రావెల్ జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మూడవ విడత నామినేషన్ లో చివరి రోజు ఎక్కువ వేసే అవకాశం ఉన్నందున అధికారులు ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించి రోజూ వారిగా నామినేషన్ లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని, చివరి రోజు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆన్నారు. కామారెడ్డి లో స్థానిక సంస్థల ఎన్నికల మొదటి దశ నామినేషన్ ప్రక్రియ నవంబర్ 27, 2025 న ప్రారంభమై 29నవంబర్ 2025 న విజయవంతంగా ముగిసిందని మొదటి విడతలో మొత్తం 10 మండలా ల్లో విస్తృతంగా నామినేషన్ దాఖలు అయ్యాయని, నామినేషన్ వివరాలు 1520 వార్డులకు మొత్తం 3833 నామినేషన్లు దాఖల య్యాయి. 167 సర్పంచ్ స్థానాలకు 1224 మంది అభ్యర్థులు నామినేషన్ లు వేయడం జరిగిందనీ, ఎన్నికల ప్రకారం, పోలింగ్ , లెక్కింపు ప్రక్రియ డిసెంబర్ 11, 2025 న జరగనుందన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్వేత, ఎంపిడిఓ సయ్యద్ సాజిద్ అలీఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక



ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్టామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ తో కలిసి పరిశీలించారు ఉప్పల్ సౌత్ స్వరూప్ నగర్‌లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్లు పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి రమణయ్య ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు ప్రతాప్ రెడ్డి సల్లా ప్రభాకర్ రెడ్డి రామ్ రెడ్డి గారు సుంకు శేఖర్ రెడ్డి మంద మురళి కృష్ణ రెడ్డి తుమ్మల్ల రాజేందర్ రెడ్డి హరీష్ రెడ్డి నరేష్ సురేందర్రావు బసిరెడ్డి జాల శీను నారాయణ రావు నంగి శ్రీను వినోద్ హరీష్ రెడ్డి భాష మెకానిక్ యాదగిరి రాజు పప్పుగుత్తుల రాజు మేనేజర్ శీను బ్రహ్మయ్య జగన్నాథ్ పటేల్ కృష్ణస్వామి అబ్దుల్ కరీం హుస్సేన్ బి కాజున్ బి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో ఘనంగా వేడుకలు

సంగారెడ్డి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....




సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టరేట్లో ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స వం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మహిళా సంక్షేమ శాఖ డిడబ్ల్యూఓ లలిత కుమారి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సౌజన్య ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వెంకటేశం డి ఆర్ డి ఏ షేర్ అధికారులు వివిధ దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య దివ్యాంగులకు ఉచితంగా సాయం అందిస్తామని తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దివ్యాంగులు అన్ని రంగాల్లో సకల అంగులతో పోటీ పడుతూ రాణిస్తున్నారని ప్రశంసించారు. దివ్యాంగ చట్టం పై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అంతర్జా తీయ దివ్యాంగుల వేడుకల సందర్భంగా ఆమె తెలిపారు. చదువులో గాని, పాటల్లో గానిఆటల్లో గాని, అన్నిట్లో ముందంజలో ఉండాలని దివ్యాంగులు ఎప్పుడూ వెనుకబడుతనం ఉండకూడదని ఆమె సూచించారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను అగ్రవర్ణా కులాలు అని చివేయాలని కుట్ర పన్నుతున్నారు

- డిబిఆర్పి వ్యవస్థాపకులు ఇమ్మడి బాబు...

నర్సంపేట డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక




నర్సంపేట లోని దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి కార్యాలయములో డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి గణిపాక అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్యఅతిథిగా హాజరై ఈసమావేశన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రతి మనిషికి మాట్లాడే హక్కు ప్రతి మనిషి కి జీవించే హక్కు అన్ని ప్రాంతలలో ఓటుతో పోటీ చేసే హక్కు మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించరు, అయినప్పటికీ ఇంకా రాజుల పాలనలో నైజాం పాలనలో జరిగిన విధంగా నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామానికి చెందిన బీసీ బిడ్డ మామిడి లక్ష్మి అనే మహిళ స్థానిక సర్పంచ్ ఎన్నికలలో నామినేషన్ దాఖలు చేస్తే వారి భర్తను కిడ్నాప్ చేసి బిసి బిడ్డ మీద దాడులు జరుగుతూ వారి మూత్రవిరక్షణలు తాగించుకుంటూ అనాగరి కతంగా జరుగుతున్న దాడులను ఖండిస్తూన్నాం, ఈ సర్పంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రిజర్వేషన్లలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మన సంఘం వారు ఆ ఏరియాలలో వాళ్లకు ఓటు విలువ తెలిపియుకుంటూ ఆ పోటీదారులకు మద్దతు ఇచ్చుకుంటూ ఓట్లు వేయించి అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరినారు ఈ కార్యక్రమంలో డిపిఆర్పి తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఎలిగేటి భాస్కర్ డిబిఆర్పి తెలంగాణ రాష్ట్ర మహిళా కన్వీనర్ ఎండి రజియా డిబిఆర్పి రాష్ట్ర కమిటీ నెంబర్ మహబూబాబాద్ ఇంచార్జి కల్తి వీరస్వామి డివిఆర్పి వరంగల్ జిల్లా కన్వీనర్ ఎండి జాక్రిషన్ డిబిఆర్పి నాయకులు మీడియం జ్యోతి గట్టి దశరథం ఎండి మోయిజోద్దీన్ ఎండి నవాజ్ ఎస్ డి హుమార్ తదితరులు పాల్గొన్నారు

## నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి





- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా/ గీసుగొండ : డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లాలోని గీసుగొండ మండలంలోని ఎలుకుర్తి గ్రామ పంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియజుద్దీన్, ఎం పి ఓ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025: భానూర్, క్యాసారం, నందిగామలో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది సంఖ్య విడుదల

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక

పటాన్చెరు రూరల్ మండలంలోని భానూర్, క్యాసారం, నందిగామ గ్రామపంచాయతీలలో సాధారణ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ అనంతరం సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ పదవులకు బరిలో ఉన్న అభ్యర్థుల తుది సంఖ్యను అధికారులు ప్రకటించారు. భానూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి 2 మంది, వార్డ్ మెంబర్ పోస్టులకు 36 మంది అభ్యర్థులు పోటీ లో నిలిచారు. క్యాసారం గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి 5 మంది, వార్డ్ సభ్యులుగా 33 మంది బరిలో ఉన్నారు. నందిగామలో సర్పంచ్ స్థానానికి 5 మంది, వార్డ్ మెంబర్ పదవులకు 39 మంది నామినేషన్లు తుదిరూపు దాల్చాయి. ఈ నామినేషన్ ప్రక్రియను భానూర్‌లో రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ యోగి బాబు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి. ప్రకాష్ పర్యవేక్షించారు. క్యాసారం-నందిగామ గ్రామాల రిటర్నింగ్ అధికారులుగా షరీఫ్ మీయ, వెంకటేశ్వర్లు, సుధారాణి విధులు నిర్వహించారు. సమగ్ర ప్రక్రియను సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో యాదగిరి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి ,ఎంఆర్ఓ రంగారావు, ఎంపీ ఓ హరీష్ శంకర్ గౌడ్ పర్యవేక్షించారు. ఎన్నికల ప్రశాంతత కోసం భానూర్ BDL సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కృష్ణ పర్యవేక్షణలో సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సంగారెడ్డి అయ్యప్ప పడిపూజలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిధి గృహం సమీపంలో బుధవారం సుప్రీంకోర్టు న్యాయవాది సాగర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పూజ కార్యక్రమం జరిగినది .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని ఎల్లప్పుడూ ఆయన ఆజ్ఞతో మనము ఉండడం అనేది ఆయన తెలిపారు. ప్రతిసారి చేసేటటువంటి యొక్క అయ్యప్ప స్వామి పడి పూజకు భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చి అయ్యప్ప స్వామిని కొలిస్తే వారికున్న కష్టాలు అన్ని తొలగిపోతాయని ఆయన తెలియజేశారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కూడా అయ్యప్ప స్వామిని వేడుకుని ఈ నెల మాసంలో అయ్యప్ప స్వామి భక్తులుగా ఉండి అయ్యప్ప స్వామిని కొలుస్తే అన్ని కష్టాలు తీరుతాయని అలాంటప్పుడు మనందరం కూడా అయ్యప్ప



స్వామి పడి పూజను స్వామికి ప్రత్యేక పూజలు చేయాలని తెలిపారు. ఈ యొక్క పడిపూజ నిర్వాహకులు ఎమ్మెల్యే ను శాలువతో ఘనంగా సన్మానించారు.

## దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలి

- అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలో కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

- దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. జిల్లా మహిళా, శిశ- దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని ఆడిటోరియం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, అప్పుడే వారు అనుకున్నది సాధించ గలుగుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగులు సమాజంలోని సకలాంగులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతున్నారని పేర్కొన్నారు. దివ్యాంగులు




సంతోషంగా సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్సి సెంటర్లు ఏర్పాటు చేశామని, అన్ని వసతులతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ఎస్హెచ్ఈ ద్వారా పీడబ్ల్యుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం రెగ్యులర్గా ప్రతి క్వార్టర్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అంతకుముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సౌజన్య, సిడిపిఓలు, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్, జుబేదా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో1.85 కోట్ల అప్పుచేసి కుటుంబంతో పరారైన వ్యాపారి

కామారెడ్డి , డిసెంబర్3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో ఓ వ్యాపారి కుటుంబంతో సహా కనిపించకుండా పోయాడు. రూ. 1. 85 కోట్ల అప్పు చేసిన ఆయన ఇంటి గోడకు లేఖ అతికించి మరీ వెళ్లిపోవడం గమనార్హం. దీంతో సదరు వ్యాపారికి అప్పు ఇచ్చిన వారు ఆందోళనకు గురవుతున్నారు.ామారెడ్డి పట్టణానికి చెందిన ఓ వ్యాపారి రాం మందిర్ రోడ్డులో సూపర్ మార్కెట్ నిర్వహిస్తుంటాడు. అతనికి వ్యాపారంలో రూ.కోటి 85 లక్షల అప్పులయ్యాయి. అందులో తనకు ఉన్న సూపర్ మార్కెట్కు వివిధ ఏజెన్సీల నుంచి తీసుకువచ్చిన సామగ్రికి సంబంధించిన అప్పుతో పాటు, బ్యాంక్ లోన్, మరొక వ్యాపారి వద్ద తీసుకున్న అప్పు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి ఎక్కువ కావడంతో పట్టణం విడిచి వెళ్లిపోయాడు. తనకు ఓ వ్యాపారి నుంచి ప్రాణహానీ ఉందని లేఖ రాసి మరీ వెళ్లడం పట్టణంలో తీవ్ర చర్చకు దారి తీసింది. కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు, సెక్రెటరీకి సదరు వ్యాపారి లేఖ రాసి, ఇంటి గోడకు అతికించాడు. బ్యాంకు, ఇతర వ్యక్తులు, ఏజెన్సీతో సహా మరొక రైస్ మిల్ వ్యాపారి వద్ద అప్పులు ఉన్నాయని లేఖలో పేర్కొన్నాడు. రైస్ మిల్ వ్యాపారి తన కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని, అతని నుంచి ప్రాణహాని ఉందని ఆరోపించాడు. అందుకే కామారెడ్డి వదిలి వెళ్లిపోతున్నామని తెలిపాడు. ఆస్తులు అమ్మి అందరి అప్పులు సెటిల్ చేస్తానని లేఖలో పేర్కొన్నారు.తన ప్రాపర్టీ కొనడానికి ఓ వ్యక్తి ముందుకు వచ్చాడని, డబ్బులు రావడానికి సమయం పడుతుందని రాశాడు. డబ్బులు రాగానే అప్పులు తీర్చేస్తానని పేర్కొన్నారు. తనకు కొంత సమయం ఇవ్వాలని, అప్పులన్నీ తీర్చేసి మళ్లీ కామారెడ్డి కి వస్తానని ఆ లేఖలో పేర్కొంటూ ఇంటి గోడకు అంటించి వెళ్లారు.

## శనగల రాధాకృష్ణ దివ్యాంగుల వృధాశ్రమంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

కోదాడ : డిసెంబర్03(తెలంగాణ పత్రిక)

కోదాడ అశోక్ నగర్ శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలకు పైగా తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతోమంది అనాధ పిల్లలు, దివ్యాంగులను చేరదీసి వారిలో ఆత్మస్థైర్యం నింపి ఆశ్రయం కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం సహకారం అందిస్తే మరింత మందికి ఆశ్రయం కల్పించి ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో



సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నాడి శాంతమ్మకి నివాళులు అర్పించిన మోతె రాజిరెడ్డి టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 03, తెలంగాణ పత్రిక

తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి నానమ్మ అన్నాడి శాంతమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు వారి దశ దినకర్మ రోజు సందర్భంగా ఈరోజు వారి స్వగ్రామం గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి గ్రామంలో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళు లర్పించిన మోతె రాజిరెడ్డి టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వేములవాడ నియోజకవర్గ అడాహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,కిరణ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో జర్నలిస్టులు



సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 3

సూర్యాపేట జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా- చాంద్ బి ల కుమార్తెలు షేక్ ఆమేనా సమ్రిన్, షేక్ అర్షియాల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో జర్నలిస్టులు గోరెంట్ల శ్రీనివాస్, కొత్తపల్లి మధుసూదన్, బయ్యారపు రవీంద్ర, కొల్లోజు నాగేంద్ర చారి,పెందుర్తి సతీష్, భీమ పంగు వెంకన్న, భాస్కరుని శ్రీనివాస్ లు పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు.

## శ్రీకాంతా చారి విగ్రహనికి నివాళులు అర్పించిన పల్లా సుందర్ రామిరెడ్డి

దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరవీరుడు కాసు శ్రీకాంత్ చారి వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గొల్లపల్లి స్టేజి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలి దశ ఉద్యమంలో తెలంగాగాణ పోరాటంలో అమరుడైన శ్రీకాంతా చారి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం చాలా గర్వ కారణమన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి శ్రీకాంత్ చారి ఆత్మహుతి చేసు కున్నారన్నారు. కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమం లో శ్రీకాంతా చారి నాన్నమ్మ కాసోజు గోవిందమ్మ, శ్రీకాంతా చారి బాబాయ్ కాసోజు శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బస్వ మల్లేశం,మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ శ్రీ కారుపోతుల బిక్షపతి, తీగల పరుశరాములు, కూతాటి నర్సింహా,సుడిగేల హన్మంతు, తీగల సత్యనారాయణ, జక్కి యాదయ్య, జక్కి అంజయ్య, రామగిరి ఉపేందర్, బట్ట గణేష్, బట్ట వేణు, బట్ట మధు, బట్ట యాదగిరి, బట్ట పరశురాములు, రామాచారి, తీగల నాగార్జున, కోనేటి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవుని గుట్ట తండా సుద్దులంతాండ రాంపూర్ గ్రామ పంచాయితీల సర్పంచులకు ప్రత్యేక ధన్యవాదాలు.

- మండల ఏ ఐ బి ఎస్ ఎస్ అధ్యక్షులు కోలా పకిరా నాయక్.

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 3.



కోటగిరి మండలంలోని దేవుని గుట్ట తండా సుద్దులంతాండ రాంపూర్ గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింద న్నారు మూడు గ్రామాలలో యువకుల కు తాండ నాయక్ కారబార్లు గ్రామస్తులు సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలబడడానికి యువకులకు అవకాశం ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి యువత రాజకీయాల్లో వచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరచాలని అనే నినాదంతో యువకులు బరిలో సర్పంచ్ పోటీలో ఉండి ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం పాలకవర్గాన్ని ఏకీగ్రీవం చేయడం పట్ల చాలా సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. తాండాలను అభివృద్ధి పథంలో నడపాలని సర్పంచ్లకు ఆయన ఈ సందర్భంగా కోరారు. తాండల్లోని పనులను గుర్తించి గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశగా ముందుకు అడుగులు వేయాలని కోరారు. సంతోష్ సేవాలాల్ మహారాజ్ 17వ దశబ్దంలోని తండాలు గ్రామపంచాయతీలో ఏర్పడి సర్పంచులుగా పదవిలను అనుభవిస్తారని చెప్పడం జరిగిందన్నారు.మూడు తండాల సర్పంచులకు పాలకవర్గ సభ్యులకు కోటగిరి మండల ఏ ఐ బి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు కోలా ఫకిరా నాయక్ మండల కమిటీ సభ్యుల తరుపున ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు.

## దుంపల గగనశ్రీ పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు




తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

దుంపల గోపి నాగమణి దంపతుల కుమార్తె దుంపల గగనశ్రీ పుట్టినరోజు వేడుక ఖమ్మం లోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సంతోషభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దయాకర్ రెడ్డి గగనశ్రీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. పుట్టిన రోజు వేడుకలో కర్లపూడి శ్రీనివాస్, బొల్లం నాగయ్య, కొప్పుల మురళీ కృష్ణ, సదువాలా లక్ష్మణ్, రవి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు దుంపల గోపి-నాగమణి అతిథులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మన పంతులుతండా అభివృద్ధి కోసం ఎంతో కృషి

అక్కన్నపేట మండల్. తెలంగాణ పత్రిక.03



పంతులు తాండ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడానికి ముందుకు వస్తున్నాడు. ఒక చిన్న అవకాశం ఇవ్వండి. తన సామర్థ్యాన్ని, కృషిని పనిలోనే నిరూపించుకుంటాడు. మాటలు కాదు పనులు, ఫలితాలు ముఖ్యమని ఆయన నమ్మకం. ఇక్కడ వంశం, జాతి, నేపథ్యంమీ ప్రమాణాలు కావుబీ మన గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమం, యువత భవిష్యత్తు, పెద్దల గౌరవం వాటికోసమే ఈ ప్రయత్నం. ఆయనకు పలువురు పెద్దల నుండి, ప్రజాప్రతినిధులుముఖ్యమంత్రి గారు, ఎమ్మెల్యే గారు మరియు స్థానిక నాయకుల నుండి కూడా సహాయం, మార్గదర్శకం ఉంది. మన గ్రామం ఎదగాలి అనేది అందరి ఆకాంక్ష. ఆ దయచేసి ఒక అవకాశం ఇవ్వండి మీ విశ్వాసాన్ని పనితో గెలుచుకుంటాము.

## తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ ఆచారి కి కొవ్వొత్తులతో ఘన నివాళులు



ఓదెల డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలం కొలనురు రైల్వేగేట్ వద్ద తెలంగాణఉద్యమ అమరవీరుడు శ్రీకాంత చారి 16వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ కొరకు ఒంటినిండా పెట్రోల్ పోసుకొని అగ్నికి ఆహుతై చివరి క్షణాల్లో కూడా అమ్మ నాన్న అనకుండా జై తెలంగాణ నినాదాలు చేసుకుంటా రోడ్డు వెంబడి పరిగెత్తుకుంటూ మరణించడం జరిగినది ఆయనతోపాటు 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగింది తన మరణంతో తెలంగాణ ఏర్పడిందని అన్నారు ఈ కార్యక్రమంలో కాసర్ల ఐలయ్య గౌడ్,జంగం కొమురయ్య,కందుల అశోక్ పటేల్, సాత్తూరి రాజేశం,పల్లపు కొమురయ్య మేర శంకరయ్య,జంగం రాయ కొమురయ్య, మాటూరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆవు మృత్యువాత

దేవరుప్పుల, డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన గుడు గుంట్ల రాములు అనే రైతుకు చెందిన ఆవు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృత్యువాత పడింది. గడ్డిని మేసుకుంటూ వెళ్తూ ట్రాన్స్ఫార్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో రాములు అనే రైతుకు సుమారు రూ. 80 వేలు నష్టం వాటిల్లినట్లు రాములు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయిన రైతు రాములును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కొండగట్టు అంజన్న దర్శనం చేసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్




కొడిమ్యాల డిసెంబర్ 3 తెలంగాణ పత్రిక.

?జగిత్యాల జిల్లా, మల్యాల మండలం, కొండగట్టు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి బుధవారం ఉదయం కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండగట్టు ఘటనపై స్పందన ?దర్శనం అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, "దిగువ కొండగట్టు ప్రాంతంలో జరిగిన దురదృష్టకర ఘటనపై కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరాలు అందజేశాం.ప్రభుత్వం బాధితులను ఆదుకునేందుకు సానుకూలంగా స్పందించింది. తప్పకుండా బాధితులకు సహాయం చేస్తామని, అండగా ఉంటామని" ఆయన పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి లక్ష్మణ్ ఫైర్అలాగే, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మంత్రి లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు."కోనసీమలో కొబ్బరి తోటలపైనా, పచ్చదనంపైనా తెలంగాణ ప్రజల కన్ను పడిందని చెప్పడం... తెలంగాణ ప్రజల మనోభావాల్ని దెబ్బతీసే వ్యాఖ్య. పవన్ కళ్యాణ్ తక్షణమే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని మంత్రి లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## జల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా విద్యావంతురాలు వెంపటి అనిత

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామపంచాయతీలో ఈసారి ఎన్నికల రసవత్తరంగా మారు నుండి గ్రామ పరిధిలో లక్ష్యంగా చేసుకొని స్వతంత్ర అభ్యర్థి వెంపటి అనిత బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. విద్యావంతురాలుగా గ్రామానికి సేవ చేయాలను దృక్పథంతో ముందుకు రావడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో విద్యావంతులు ను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అభిప్రాయపడింది. విద్యావంతుల ఆదరణతో గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆధునిక సంకేతకాలు ప్రభుత్వ పథకాలు వినియోగం పారదర్శక పరిపాలన ఇవన్నీ విజేతను సాధ్యమని వెంపటానిత పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి మహిళా సంక్షేమ యువతకు అవకాశాలు శానిటేషన్ తాగునీటి సమస్యల పరిష్కారం అంటే అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానని ఆమె హామీ ఇచ్చారు. అభ్యర్థితో ప్రకటన తర్వాత గ్రామంలో పలువురు యువత మహిళలు విద్యార్థులు ఆమెకు మద్దతు ప్రకటించారు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వస్తున్న విద్యావంతుల అభ్యర్థులను ఆదరించాలని అనిత కోరుతున్నారు. జల్లేపల్లి ఎన్నికల బేడీ మొదలైన నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి వెంపటానిత పోటీ గ్రామస్థాయిలో కొత్త చైతన్య ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.



## మంత్రి పొంగులేటి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ బిస్లీ గెలుపు ఖాయం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో దయాకర్ రెడ్డి రామసహాయం నరేష్ రెడ్డి సూచనల మేరకు మ చంద్రుతండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ బిస్లీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నానని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైన పట్టిన జెండాను వీడలేదని గ్రామ ప్రజలంతా అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు తంబూరు దయాకర్ రెడ్డి రామసహాయం నరేష్ రెడ్డి సూచన మేరకు చంద్ర తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును వేయాలని ఆమె కోరారు.మంత్రి పొంగులేటి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ బిస్లీ గెలుపు ఖాయం



(తెలంగాణ పత్రికఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో దయాకర్ రెడ్డి రామసహాయం నరేష్ రెడ్డి సూచనల మేరకు చంద్రుతండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ బిస్లీ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నానని ఎన్ని కష్ట నష్టాలు ఎదురైన పట్టిన జెండాను వీడలేదని గ్రామ ప్రజలంతా అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆమె కోరారు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు తంబూరు దయాకర్ రెడ్డి రామసహాయం నరేష్ రెడ్డి సూచన మేరకు చంద్ర తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును వేయాలని ఆమె కోరారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

- మాలల్లారా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించండి
- ముడుసు జాకబ్ ప్రతాప్
- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా: తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ వర్గీకరణతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించి ఎస్సీ వర్గీకరణ చేశారు ఎస్సీ వర్గీకరణతో తెలంగాణలో ఉన్న మాల కులస్తులకు ఉద్యోగ ఉపాధి విద్యలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగింది. తెలంగాణ మాల సోదరులారా మన పిల్లల భవిష్యత్తు కోసం ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించే విధంగా మాల కులస్తులు ఒక సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీని ఓడించండి అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ చేశారు మరి క్రిమిలేయర్ ఎందుకు చేయలేదు క్రిమిలేయర్ చేస్తే అందరికీ నష్టం జరుగుతుందని ఈ తెలంగాణ ప్రభుత్వం క్రిమిలేయర్ చేయకుండా ఎస్సీ వర్గీకరణ చేశారు. ఒక కుటుంబంలో రాజకీయాల్లో నాయకులు వారి వారసులు వీళ్లే పదవులు అనుభవిస్తున్నారు మిగతా వాళ్లకు ఆ పదవులు దొరకడం లేదు అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలలో వారి కుటుంబంలో ఉన్న వారికి మాత్రమే ఉద్యోగాలు వస్తున్నాయి క్రిమిలేయర్ చేస్తే అన్ని వర్గాలకు అన్ని కులాలకు న్యాయం జరుగుతుంది కాబట్టి వెంటనే క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ ఉపసం హరించుకునే వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ మాల మహానాడు అనేక పోరాటాలు చేసి కాంగ్రెస్ పార్టీని గద్దె దించే వరకు మాల మహానాడు పనిచేస్తుందని రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయి

- ఇస్లావత్ తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ పంతులు నాయక్

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 3 కుమ్మరి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ సర్పంచులను గెలిపిస్తాయని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్ పంతులు నాయక్ అన్నారు. పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఇస్లావత్ తండా సర్పంచ్ అభ్యర్థికి పోటీ చేసేందుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరి దయాకర్ రెడ్డి కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇస్లావత్ తండ గ్రామపంచాయతీలో 8 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు ఉపసర్పంచ్ కూడా కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన ఆశాభావ వ్యక్తం చేశారు.



# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

సిరిసిల్ల కలెక్టరేట్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) :

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమినషర్ రాణి కుముదిని ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన వీడియో కాన్ఫరె న్స్‌లో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహే ష్‌బీ గీతే, జిల్లా ఎన్నికల పరిశీలకులు రవికుమార్, వ్యయ పరిశీలకులు రాజ్‌కు మార్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలె ట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్లపై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. సింగిల్ నామినే షన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్‌టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటర్ స్లిప్ ల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిచేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలె ట్ పత్రాలు అవసరమైన మేర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక



శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో అంతర్ జిల్లాల చెక్ పోస్ట్‌ల ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నా మన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీపీవో షరీఫుద్దిన్, జిల్లా సంక్షమా ధికారి లక్ష్మీరాజం, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, నోడల్ అధికారి నవీన్, ఏవో రాం రెడ్డి